# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 351 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.24.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆర్థప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875



## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి







## ముగిసిన జపాన్ పర్యటన

### నేడు హైదరాబాద్ కు సీఎం రేవంత్ రెడ్డి!




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్య టన మంగళవారం ముగిసింది. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకు రావడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 22 వరకు 8 రోజులపాటు జపాన్ లో పర్యటించారు. జపాన్ లోని ఓసాకాలో జరిగిన ఇండస్ట్రియల్ ఎక్స్ పో పాల్గొన్న అనంతరం.. వివిధ పారిశ్రామిక వర్గాలతో పలు సమావేశాలు జరిపారు. 8 రోజుల జపాన్ పర్యటనలో సీఎం బృందం తెలంగాణకు రూ. 12,062 కోట్ల పెట్టుబడులను సాధించారు. ఈ భారీ పెట్టుబడులతో రాష్ట్రంలో దాదాపు 3500 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయని అధికారులు పేర్కొన్నారు. కాగా పర్యటనలో చివరి రోజున జపాన్‌లోని ప్రసిద్ధ హిరోషి మా శాంతి స్మారకాన్ని మహాత్మా గాంధీ విగ్రహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలోనే ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి బృందం తిరిగి హైదరాబాద్ కు రానున్నారు.

## రామాలయ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క





ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

బుధవారంరోజు ములుగు జిల్లా కేంద్రములోని రామాలయ ప్రాంగణములో 10 లక్షల రూపాయల తో ఆలయ అభివృద్ధి కి భూమి పూజ చేసిన మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రి గారిని శాలువా తో సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని రాబోయే రోజుల్లో ఇంకా కొన్ని పనులు చేపట్టే విధంగా కృషి చేస్తానని ములుగు నియోజక వర్గంలోని అన్ని గుడులకు నిధులు కేటాయించి అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఇక పాకిస్థాన్ ఖేల్ ఖతం సంచలన నిర్ణయం దిశగా ప్రధాని మోదీ అదే కానీ జరిగితే

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

జమ్ముకశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రమూకలు జరిపిన ఘాతుకానికి దేశం ఉలిక్కి పడింది. పహల్గాంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు జరిపిన మారణహోమానికి అభం శుభం తెలియని 28 మంది పర్యాటకులు మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నారు. సైనిక దుస్తుల్లో వచ్చిన టెర్రరిస్టులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. కాల్పుల శబ్దం విన్న భద్రతా బలగాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఉగ్రమూకల కోసం వేట మొదలు పెట్టాయి. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ ఈ ఘటనను పిరికిపంద చర్యగా అభివర్ణించారు. అటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ ఘటనను అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికే పహల్గాం చేరుకున్న భారత హోం మంత్రి అమిత్ షా.. మృతదేహాలకు నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపి ఓదార్చారు. అయితే ఉగ్రమూకలు జరిపిన ఈ దాడిపై ప్రధాని మోదీ ఏం నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఉత్కంఠంగా మారింది. అతి త్వరలోనే ప్రధాని మోదీ సంచలన నిర్ణయం తీసుకుంటారని భద్రతా బలగాలతోపాటు దేశ ప్రజలు భావిస్తున్నారు. గతంలో 2016లో భారత సైనిక స్థావరంపై ఉగ్రమూకలు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 19 మంది సైనికులు మరణించారు. ఆ ఘటనకు ప్రతీకారంగా ప్రధాని మోదీ పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్




ప్రకటించారు. ఉరి సర్జికల్ స్ట్రైక్" 2016లో పాక్ ఆక్రమిత కశ్మీర్ లో భారత సైన్యం చేసిన ఒక సైనిక చర్య. ఇది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుంది. 2016 సెప్టెంబర్ లో ఉరిలో భారత సైనిక శిబిరంపై ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా ఈ దాడి జరిగింది. మళ్లీ అలాంటి సర్జికల్ స్ట్రైక్ కు ప్రధాని మోదీ నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. అదే కానీ జరిగితే పాకిస్థాన్ సరిహద్దుల్లోని ఉగ్రమూకలను ఏరి పారేయవచ్చని కాశ్మీర్ కు చెందిన మాజీ ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. పహల్గాం దాడి అనంతరం పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ పైనా కేంద్రం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. కాశ్మీర్, పీఓకే ప్రాంతంలో ఉగ్రవాదుల ఏరివేతకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. కాశ్మీర్ పరిస్థితులను ప్రధానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ వివరించారు. మరోవైపు త్రివిధ దళాధిపతులతో రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సమావేశమయ్యారు. ఈ మేరకు ఇవాళ సాయంత్రం కేంద్ర కేబినేట్ కీలక భేటీ నిర్వహించనుంది. ఈ సమావేశంలో ప్రధాని మోదీ సంచలన నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది.

## సింగల్ విండో డైరెక్టర్ కోడ బాలకృష్ణ ను పరామర్శించిన రాష్ట్ర మంత్రి సీతక్క



నివాస్ న్యూస్ ప్రతినిధి

బుధవారంరోజు మంగపేట మండలం రమణక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి / సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ కొద్దీ రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ లో గాయపడగా వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి – స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈ కార్యక్రమం లో. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి తో పాటు గా జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు

## బొట్టు ఉందని చంపేశారు భర్తతో హనీమూన్‌కు వచ్చిన భార్య అరణ్య రోదన వీడియో వైరల్.



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

జమ్ము కశ్మీర్ లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. ముఖ్యంగా అనంత్ నాగ్ జిల్లా పహాల్గంలో హిందు టూరిస్టులే టార్గెట్ గా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో.. దాదాపు.. 27 మంది టూరిస్టులు ఘటన స్థలంలోనే విగత జీవులుగా మారిపోయారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి సీరియస్ గా ఉంది. ఇదిలా ఉండగా.. ఈ ఘటనలో.. బైసరన్ ప్రాంతంలో విహరించేందుకు వచ్చిన హిందుటూరిస్టులు టార్గెట్ ఉగ్రమూకలు కాల్పులకు తెగబడ్డాయి. ఈ ఘటనలో ఇటీవల పెళ్లి అయి.. హనీమూన్ కు వచ్చిన జంట ఘటన పెను విషాదంగా మారింది. భార్య కళ్ల ముందే భర్తను పాయింట్ బ్లాంక్ లో కాల్చిచంపారని...మహిళ వాపోయింది. తన మతం అడిగి మరీ ఈ దాడులకు పాల్పడినట్లుకూడా ఆమె చెప్పింది. హిందువులు, బొట్టు ఉన్నవాళ్లను టార్గెట్ గా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులు జరిపారని పహాల్గంలోని బాధితులు బలగాలకు వెల్లడించాయి. అడవి ప్రాంతం నుంచి ఒక్కసారిగా ఉగ్రవాదులు బైసరన్ ప్రాంతానికి వచ్చి ఇష్టమున్నట్లు కాల్పులకు తెగబడ్డారు. అప్పటి వరకు ఆనందంగా..కేరింతలతో ఉన్న ప్రదేశమంతా రక్తపాతంతో, శవాల దిబ్బగా మారింది . ఈ ఘటనను జమ్ము సీఎం ఒమర్ అబ్దుల్లా ఖండించారు. అదే విధంగా ప్రధాని మోదీ ఘటనపై ఆరాతీశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా హుటా హుటీన శ్రీనగర్ కు బయలుదేరారు. గాయపడిన వారిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన మరోసారి దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఈఘటనకు చెందిన వీడియోలు వైరల్గా మారాయి.

## ఉగ్రవాదాన్ని నిరోధించాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి

గాజువాక (విశాఖపట్నం) : ఉగ్రవాదాన్ని నిరోధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్ర దాడిలో విశాఖలోని బీచ్ రోడ్డు ప్రాంతానికి చెందిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి చంద్రమౌళి మృతి చెందడంతో ఆయన భౌతికకాయాన్ని బుధవారం రాత్రి విశాఖ ఎయిర్‌పోర్టుకు తీసుకొచ్చారు. అక్కడ ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమానికి చంద్రబాబు హాజరయ్యారు. చంద్రమౌళి భౌతికకాయం వద్ద పూలు జల్లి, జాతీయ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చంద్ర బాబు మాట్లాడుతూ కాశ్మీర్‌లో జరిగిన కాల్పుల్లో రాష్ట్రానికి చెందిన ఇద్దరు మృతి చెందారని తెలిపారు. వారిలో విశాఖకు చెందిన చంద్రమౌళి ఒకరిని చెప్పారు. పథకం ప్రకారమే ఉగ్రవాదులు ఈ దాడికి దిగారన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తేవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలిపారు. బాధిత కుటుంబాలు నిలదొక్కుకోవడానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం, రాష్ట్రం సమన్వయంతో వ్యవహరించి భద్రతను పెంచుతామన్నారు. రాష్ట్రంలో సముద్రతీరం ఎక్కువగా ఉన్నందున మరింత భద్రత అవసరమని తెలిపారు.

## జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల హింసకాండ

### నేడు జమ్మూ బంద్ కు పిలుపు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ దాడిలో టెర్రరిస్టులు పర్యాటకులను వారి మతాన్ని అడుగుతూ కాల్చి చంపారు. ఈ ఘటనకు సంబంధించి ప్రత్యక్ష సాక్షులు కొన్ని వివరాలు వెల్లడించారు. జమ్మూలోని అందమైన మైదానాల్లో ఉన్న పహల్గా మ్ లో ఉగ్రవాదులు చేసిన హింసకాండ సంచలనం రేపింది. మినీ స్విట్జర్లాండ్ అని పిలిచే ఈ పర్యాటక ప్రదేశంలో మంగళవారం పర్యాటకు లపై టెర్రరిస్టులు దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఫలానా మతా న్ని అవలం బించలేదనే కారణంతో 28 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్నారు ఉగ్రవాదులు.

సౌదీ నుంచి స్వదేశానికి బయలుదేరిన ప్రధాని మోదీ

ప్రత్యక్ష సాక్షులు చెప్పిన కథనం ప్రకారం

ఉగ్రవాదులు స్థానిక పోలీస్ దుస్తులు ధరించి, ఫేస్ మాస్కులు ధరించి వచ్చా రు. మొదట టూరిస్టుల పేర్లు..మతం అడిగారు. ఆ తర్వాత కల్మా చదవమని బలవంతం చేశారు. కల్మా చదవని వారిని.. సంకోచిం చిన వారిని అక్కడికక్కడే కాల్చి చంపారు. ముఖ్యం గా హిందూ పురుషులనే టార్గెట్ చేశారు. మహారాష్ట్రలోని పూణే నుంచి పహల్గామ్ సందర్శ నకు వచ్చిన ఆశావరి మాట్లాడుతూ..దుండగులు పురుషులను వేరు చేసి కల్మా చదవమని బలవంతం చేశారు. చద వని వారిని అక్కడికక్కడే కాల్చి చంపారు. పోలీసుల తరహా యూనిఫామ్స్ ను చూసి దాడి చేసిన వారు టెర్రరిస్టులని ఎవరూ ఊహించలేరన్నారు. మరణించినవారిలో ఇద్దరు విదేశీయులు, ఇద్దరు స్థానికులు ఉన్నట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ..ఈ ఉగ్రదాడి దుర్మార్గమని



వ్యాఖ్యానిం చారు. మధ్యాహ్నం 3 గంటల సమయం ఈ దాడి జరిగింది. జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సహా పలు పార్టీలు బుధవారం బంద్ కు, నిరసనలకు పిలుపునిచ్చాయి. దీంతో జమ్మూ అంతటా కూడా భారీ భద్రతను పెంచారు. ఈ దాడి నేపథ్యంలో కాంగ్రెస్, జమ్మూ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, జమ్మూ బార్ అసోసి యేషన్, విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ భజరంగ్ దళ్ జమ్ముకశ్మీర్ యూనిట్ బుధవారం ఒకరోజు జమ్మూ బంద్ కు పిలుపు నిచ్చాయి. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ ప్రత్యేక నిరసనలు ప్రకటించారు. బుధవారం జమ్మూ ప్రజలు సంపూర్ణ బంద్ పాటించాలని విజ్ఞప్తి చేసిన పీసీసీ ప్రధాన అధికార ప్రతినిధి రవీందర్ శర్మ ఉగ్రవాదులు అమాయకులను చంపడం సరికాద న్నారు. తమ గడ్డపై ఉగ్రవాదాన్ని సహించేది లేదన్న సందే శాన్ని ఇచ్చేందుకు సంపూర్ణ బంద్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# రూల్స్ మేరకే ఇందిరమ్మ ఇండ్లను కట్టుకోవాలి వీపీ గౌతమ్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23**

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఫ్రీగా ఇస్తామని వెల్లడి సిద్ధిపేట రూరల్ : ఇందిరమ్మ ఇండ్లను రూల్ మేరకు లబ్ధిదారులు నిర్మించుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ స్పష్టంచేశారు. 400 స్క్వేర్ ఫీట్ల నుంచి 600 స్క్వేర్ ఫీట్లలోపు మాత్రమే ఇంటిని నిర్మించుకోవాలని, అంతకంటే ఎక్కువగా కట్టుకుంటే ఖర్చులు ఎక్కువ అవుతాయని పేర్కొన్నారు. సోమవారం పైలట్ గ్రామమైన వెంకటాపూర్ లో ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో సమావేశమై తగు సూచనలను, సలహాలు ఇచ్చారు. సిమెంటు, ఐరన్, ఇసుక, ఇటుకలతో పాటు మేస్త్రి రేట్లు పెరిగాయని లబ్ధిదారులు తెలుపగా, ఫ్రీగా ఇసుక పంపిణీ చేస్తామని తెలిపారు. ధరల నియంత్రణకు సప్లయర్లతో జిల్లాస్థాయిలో మీటింగ్ నిర్వహించి పెరగకుండా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ కు చెబుతానని చెప్పారు. సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ దామోదర్ రావు అధికారులు ఉన్నారు.

# సంగారెడ్డి సెంట్రల్ జైలులో అఘోరి శ్రీనివాస్



**సంగారెడ్డి నివాస్ న్యూస్ ఏప్రిల్ 23**

చీటింగ్ కేసులో 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు ఇక్కడి నుంచి అఘోరిని మరో జైలుకు పంపే ప్రయత్నాల్లో జైలు అధికారులు

# పహల్గాం ఘటన వెనుక ఏడుగురు ఉగ్రవాదులు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : పహల్గాంలోని బైసరన్‌లో ప్రకృతి అందాలు వీక్షిస్తున్న పర్యాటకులపై జరిపిన దాడిలో ఏడుగురు ఉగ్రవాదులు పాల్గొన్నారని, వీరిలో నలుగురైదుగురు పాకిస్తానీయులేనని అధికారులు తేల్చారు. దాడికి పాల్పడిన వారిలో ఇద్దరు స్థానిక ఉగ్రవాదులు వున్నట్లుగా ప్రత్యక్షసాక్షులు, ఇంటెలిజెన్స్ నివేదికలు సూచిస్తున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. వారి వివరాలు ఇంకా తెలియరాలేదు. 2018లో ఇద్దరు కాశ్మీరీలు పాక్ వెళ్లి అక్కడ శిక్షణ తీసుకుని ఈ దాడికి పాల్పడినట్లుగా భావిస్తున్నారు. 'ఉగ్రవాదులు మాట్లాడిన ఉర్దూ భాషను పాకిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలలో వాడతారు. వారు కాశ్మీర్‌లోని ఏ ప్రాంతానికి చెందిన వారో ఇంకా తెలియలేదు' అని భద్రతా సంస్థకు చెందిన ఓ అధికారి చెప్పారు. ఉగ్రవాదులు కాశ్మీర్‌లోకి ఎలా ప్రవేశించారో, వారు అక్కడ ఎంతకాలం నుండి ఉంటున్నారో అన్న విషయాలు ఇంకా తెలియరాలేదు.

దాడికి పాల్పడిన ఉగ్రవాదులలో ముగ్గురి ఊహా చిత్రాలను అధికారులు విడుదల చేశారు. వారికి సంబంధించిన సమాచారం అందిస్తే రూ.20 లక్షల చొప్పున రివార్డు అందజేస్తామని ప్రకటించారు.

దాడికి పాల్పడిన ఉగ్రవాదులందరూ పిర్ పంజాల్ పర్వత శ్రేణుల ఎగువ ప్రాంతాలకు తప్పించుకుని వెళ్ళిపోయి వుంటారని అనుమానిస్తున్నారు.

దీంతో సైన్యం, పారామిలటరీ దళాలు, జమ్మూ కాశ్మీర్ పోలీసులు తీవ్రంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఇదిలావుండగా మంగళవారం సాయంత్రమే శ్రీనగర్ చేరుకున్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బైసరన్‌లో పర్యటించి దాడి వివరాలు తెలుసుకున్నారు. భద్రతా సమీక్షా సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారు. దాడిలో గాయపడిన బాధితులను బుధవారం పరామర్శించారు.

# పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో ఘనంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు.. పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు... అందరివాడు, స్థానికుడు, తమ ఇంట్లో ఒకడిగా పిలిపించుకుంటున్న మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, సతీమణి వాకిటి లలిత 25వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా పట్టణంలోని స్థానిక పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతుల పేరు మీదుగా అర్చన కార్యక్రమం నిర్వహించిన పూజారులు, వారి ఇంటి దైవం ఆంజనేయస్వామి దీవెనలు చల్లగా ఉండాలని కోరుతూ తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం భారీ కేక్ కటింగ్, పల్లకీ సేవ, రథోత్సవ కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.. ఎమ్మెల్యే దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీ గురుకులాల్లో ఇంటర్ అడ్మిషన్లకు నోటిఫికేషన్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23**

ఈ నెల 22 నుంచి వచ్చే నెల12 వరకు చాన్స్ హైదరాబాద్ : బీసీ గురుకులాల్లో 2025u26 అకాడమిక్ ఇయర్కు సంబంధించి ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్లకు నోటిఫికేషన్ రిలీజ్ అయింది. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని బీసీ గురుకుల సెక్రటరీ సైదులు తెలిపారు. ఈ నెల 22 నుంచి వచ్చే నెల12 వరకు https://mjptbcwreis.telangana.gov.inhttps://mjpabcwreis.cgg.gov.in/TSMJBCWEB/ వెబ్ సైట్ లలో అప్లై చేసుకోవాలని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన సూచించారు. ఎంట్రన్స్ ఎగ్జామ్ లేకుండా పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా అడ్మిషన్లు కల్పిస్తున్నట్టు సెక్రటరీ చెప్పారు. బీసీ గురుకులాల్లోని130 జూనియర్ కాలేజీల్లో బాలురకు11,360 సీట్లు, 127 జూనియర్ కాలేజీల్లో బాలికలకు10,720 సీట్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ పోరిక బలరాం నాయక్ తల్లి లచ్చిబాయి సంవత్సరికంలో పాల్గొన్న ముఖ్య నాయకులు జర్నలిస్టులు



**హనుమకొండ జిల్లా 23 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

ఈ రోజు హనుమకొండ టీచర్స్ కాలనీ ఫేస్2 లో వారి యొక్క ప్రధమ సంవత్సరికం లో పాల్గొన్న బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ క్రమశిక్షణ కమిటీ సభ్యులు లావుడియా రాజు నాయక్ పోరిక సమ్మలాల్ పోరిక ఈశ్వర్ సింగ్ నందా నాయక్ రిటైర్డ్ జిఎం, భారతీయ నాయక్ రిటైర్డ్ ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్, విజయ్ కుమార్ ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్, కరంచంద్ ఎక్సైడ్ డిపార్ట్మెంట్ డిఎస్పి, జర్నలిస్టులు భూక్యా శ్రావణ్ నాయక్, డాక్టర్ బలరాం నాయక్, కొర్ర నారాయణ సింగ్ రిటైర్డ్ హెడ్మాస్టర్, ధరమ్ సింగ్ శానిటరీ ఇన్స్పెక్టర్, గులాబ్ సింగ్ రవినాథ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ నునావత్ జవహర్ లాల్,నవీన్ నాయక్ కాంగ్రెస్ నాయకులు, గుమ్మడి సోమన్న మాజీ జెడ్పిటిసి, పోరిక రామ్ కుమార్ మాజీ సర్పంచ్, శ్రీను నాయక్, బొల్లికొండ . నారియా నాయక్, భూక్య మోహన్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించినారు

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తగ్గేదేలే!

**నివాస్ న్యూస్ ప్రతినిధి** మార్కాపురం : మార్కాపురంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రైవేటు విద్యా సంస్థలకు ఏ మాత్రం తగ్గేదేలే అన్నట్లుగా ఉత్తీర్ణత సాధించారు. కార్పొరేట్ స్థాయి ఫలితాల అబ్బురపరిచారు. గత మార్చి నెలలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో మార్కా పురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుంచి 254 మంది విద్యార్థు లు పరీక్షలకు హాజరుకాగా అందులో 222 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. దీంతో ఉత్తీర్ణత 87 శాతంగా రికార్డు సృష్టించింది. ఆ పాఠశాలకు చెందిన చెప్పల్లి శ్రీహర్ష సాయి 600/582 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. కోట్ల వెంకటశివారెడ్డి 568 మార్కులతో ద్వితీయ స్థానంలో ఉన్నారు. షేక్ ఖాసింవలి 564 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. విశేషం ఏమిటంటే ఆ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 49 మంది 500లకు పైగా మార్కులు సాధించడమే! పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన శ్రీహర్షసాయితో పాటు ఆయన తండ్రి చెప్పల్లి నారాయణను ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు మునగాల చంద్రశేఖరరెడ్డి, ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సత్కరించారు.

# విద్యా వ్యవస్థలో,తల్లిదండ్రుల ఆలోచనలో మార్పులు రావాలి....

## సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**




నారాయణపేట జిల్లా. బిజ్వార్ గ్రామం. ఏ దేశ పురోగతి అయిన యువత చేతుల్లో ఉంటుందని వారు ఏ మార్గంలో వెళ్తే సమాజం అటువైపు వెళుతుందని ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలు అందిపుచ్చుకోవాలని దీనికి గాను విద్యావ్యవస్థలో,తల్లిదండ్రులు ఆలోచనలో మార్పులు వచ్చి యువతలో పరివర్తన తో పాటు ఆధ్యాత్మిక భావం పెరిగినప్పుడు సమాజం సుస్థిరంగా ఉంటుందని తెలుగు ఉపన్యాసకులు,సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో అకాడమిక్ ఇయర్ చివరి రోజు సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యార్థులు చిన్నతనం నుంచే గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు చదివి వారిని ఆదర్శంగా తీసుకోవాలని,పిల్లలను బాధ్యతాయుతంగా పెంచితే పెద్దయ్యాక సక్రమంగా ఉంటారన్నారు.దీనికి ఉదాహరణగా చెప్తూ బెంగళూరులో మోక్షగుండం విశ్వేశ్వరయ్య మ్యూజియం ఉందని దానిని సందర్శించినప్పుడు అక్కడ ఒక పెద్ద చార్టు కనిపిస్తుందని,మోక్షగు%శీ%డం విశ్వేశ్వరయ్య దినచర్య 24 ఏటా ఎలా ఉండేదో ఆయన 102 వ ఏళ్ల నాటికి అలాగే ఉంది అని దాని పై రాసి ఉందని అలాగే నేటి యువత నైతిక విలువలకు జీవితాంతం కట్టుబడి ఉండాలన్నారు.దీనికి తల్లిదండ్రుల జాగరూకత అవసరం అన్నారు.చిన్నతనం నుంచి ఆధ్యాత్మిక భావాలు పెంచాలని,అవి వ్యక్తిలో జంతు స్వభావం పెరగకుండా చేస్తాయన్నారు.దీనికి విద్యా వ్యవస్థలో మార్పులు వస్తే మనిషి ప్రవర్తన మారుతుందన్నారు.నేటి యువతలో అధిక మంది చరవానులకు వ్యసన పరులుగా మారుతున్నారని ఉదయం లేచింది మొదలు మన చేతులు,కళ్ళు చరవానుల్లో మునిగి పోతున్నాయని దీని ప్రభావం కారణంగా ఒక వ్యక్తి 20 సెకండ్ల పాటు కూడా ఏకాగ్రత చూపించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనికి ప్రత్యామ్నాయం పుస్తక పఠనం,యువత నిత్య విద్యార్థిగా ఉండాలని పుస్తక పఠనానికి దూరమైతే వికాసం ఉండదని పేర్కొన్నారు.అనంతరం ఆయా తరగతుల మొదటి,ద్వితీయ ర్యాంకర్లకు పాఠశాల ప్రిన్సిపల్ భీ0రెడ్డి,సిద్రా0 తో పాటు ఉపాధ్యాయునిలు రాధిక,అరుణ,ప్రభావతి, లక్ష్మి,అనితలచే ప్రశంసా పత్రాలు,ప్రోత్సాహక బహుమతులు అందించారు.

# వ్యవసాయ కార్మిక సంఘం విస్తృత సమావేశాలు జయప్రదం చేయండి..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**




నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మరికల్ మండల కేంద్రంలో ఈ నెల 26,27తేదీల్లో జరుగు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాలు జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణ మండల కార్యదర్శి బొల్ల దేవప్ప సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు కోరారు కృష్ణ మండల పరిధిలోని కృష్ణ హిందూపూర్ టై రోడ్ గుడెబల్లూర్ తదితర గ్రామాల్లో కరపత్రాలు పంచుతూ గోడ పత్రికలు విడుదల చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం పేదలు భూములు దౌర్జన్యంగా లాక్కోవాలని చూసినందుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా పట్టాలు ఇస్తామని హామీనిచ్చినందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చారు .ఇచ్చిన మాట ప్రకారం పాపుపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు మూడు నెలలు గడుస్తున్నా డబ్బులు రావడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగ ఉపాధికి నిధులు తగ్గిస్తుందన్నారు.ఉపాధి హామీ కులీలకు రోజు కూలి 600/-రూాలు,సంవత్సరంలో 200రోజులు పనులు కల్పించాలి,పని ప్రదేశాల్లో నీడకోసం టెంట్లు, మంచినీళ్లు,మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26 శనివారం రోజు జరుగు ర్యాలీ బహిరంగ సభలో ప్రజలు,ఉపాధి కూలీలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వాకిటి బాబు డి సురేష్ వి రాజు అంజప్ప శెట్టి శివప్ప శెట్టి వెంకటేష్ పంతికి వెంకటేష్ ఎల్లప్ప పల్లె నర్సప్ప పామకోల సాదు నరసప్ప ఎస్ఎఫ్ఐ నాయకులు నయీమ్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు మేలు జరగాలనే ఉద్దేశంతోనే ఈ భూభారతి




**మేడ్చల్ జిల్లా ఏప్రిల్ 23,నివాస్ న్యూస్ ప్రతినిధి:-.**

ఎంతోమంది మేధావులు నిపుణులు అనుభవజ్ఞులు లీగల్ ఎక్స్పర్ట్స్ ఎన్నో విధాలుగా ఆలోచించి ప్రజలకు రైతులకు మేలు జరగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ భూభారతి చట్టాన్ని రూపకల్పన చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం మేడిపల్లి మండలం లోని పిర్జాదిగూడ గ్రామంలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ గౌతమ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి పరుస్తూ తెలిసి తెలియక జరిగిన తప్పులను సవరించే ఆప్షన్ ఈ భూభారతిలో ఉందని ఆర్డీవో కు అధికారాలు ఈ చట్టంలో కల్పించడం జరిగిందన్నారు రైతులెవరు ఆందోళన చెందవద్దని వారి సమస్యలను ఈ భూభారతిలో పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు భూ లిటిగేషన్ సమస్యలను కూడా భూభారతిలో పరిష్కరించే అవకాశం ఉందన్నారు భూ సరిహద్దులు పారదర్శకంగా జరిగేలా బుధార్ కూడా ఈ భూభారతిలో ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు ఒకే సమయంలో రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ చేసే విధంగా ఆప్షన్ ఉందన్నారు విరాసత్ మెడిటేషన్ చేయాలంటే తప్పకుండా సంబంధికులకు నోటీసులు జారీ చేసి పరిశీలించిన అనంతరం చేస్తామన్నారు ప్రతి సమస్యకు రైతులు అప్పీల్ చేసుకునే అవకాశం ఈ భూభారతి చట్టం లో ఉందని కలెక్టర్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారుల పై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టరు తెలిపారు.

# జలమండలి ఆఫీసును ఘనంగా ప్రారంభోచవం

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 23,నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్ జిల్లా : నాగారం మున్సిపల్ పరిధిలోని రాజ్ సుక్ నగర్లో ఉన్న జలమండలి ఆఫీసును ఓపెన్ చేసిన సందర్భంగా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజేటి వేణుగోపాల్, రాజ్ సుక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ దాసు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు, మాదిరెడ్డి రాజిరెడ్డి ని కలిసి. ఈ సందర్భంగా నాగారం ఏరియాకు రెండు రోజులకు ఒకసారి మంచి నీటిని సరఫరా చేయవలసిందిగా కోరరు. దీనికి వారు స్పందించి త్వరలో తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# బొల్లారం రమేష్ గౌడ్ కుటుంబాని పరామర్శించిన మైనంపల్లి



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

మేడ్చల్ జిల్లా: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని వినాయక నగర్ కాలనీలో బొల్లారం రమేష్ గౌడ్ పరమపదించిన సందర్భంగా నివాసానికి వెళ్ళి ప్రగాఢ సంతాపం తెలిపారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మల్కాజ్గిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ మరియు కార్యకర్తలు,కాలనీవాసులు పాల్గొనారు.

# హృదయవిదారకం జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రదాడిని ఖండించిన ఆర్ఎస్ఎస్




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించింది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్). ఈ దాడి అత్యంత దారుణమని, హృదయ విదారకమైనదని ఆర్ఎస్ఎస్ కీలక నేత దత్తాత్రేయ హొసబాలే పేర్కొన్నారు. ఇది మన దేశ ఐక్యత, సమగ్రతపై దాడి. అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు తమ విభేదాలకు అతీతంగా ఈ ఉగ్రవాద చర్యను ఖండించాలని ఆర్ఎస్ఎస్ పిలుపునిచ్చింది. ఇది మన దేశ ఐక్యత, సమగ్రతపై దాడి. ఈ దాడికి కారణమైన వ్యక్తులకు తగిన శిక్ష విధించేలా చూడాలని తెలిపింది.

# చిరు సత్కారం... ఘనంగా వీడ్కోలు..



నివాస్ న్యూస్ పాల్వంచ

పాల్వంచ మండలం కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ నందు సీనియర్ స్కూల్ అసిస్టెంట్ బి.రమాదేవి ముందస్తు పదవి విరమణ కార్యక్రమం పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లొడిగా రామారావు అధ్యక్షతన ఉపాధ్యాయులు సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయునీలు ప్రకృతి నుంచి ఆకులు పువ్వులను సేకరించి కృత్రిమంగా తయారు చేసిన బొకేలు, పచ్చని మొక్క ను అందజేయడం విశేషం. ఈ సందర్భంగా హెచ్ ఎం లొడిగా రామారావు మాట్లాడుతూ... 35 సంవత్సరాల పాటు గిరిజన సంక్షేమ శాఖ లో విద్యార్థులకు ఉపాధ్యాయురాలిగా తను చేసిన సేవలు మరువలేనివని, సర్వీస్ మొత్తం ప్రశాంతంగా ఒత్తిడి లేకుండా నిర్వహించారని అన్నారు. ప్రత్యేకంగా పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.పదవి విరమణ తరువాత ప్రభుత్వం నుంచి వచ్చె బెనిఫిట్స్ కై సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ... అందరితో కలివిడిగా ఉంటూ.. తన విధి నిర్వహణలో ప్రారదర్శకంగా పని చేస్తూ అందరికి ఆదర్శం అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ పోలేబోయిన.వెంకటేశ్వర్ల, వార్డెన్ భట్టు శంకర్, పిడి బాల సుబ్రమణ్యం,పద్మావతమ్మ స్వరూప రాణి,సపావత్ బాలు, యం.బాలు నాయక్, సతీష్ కుమార్, భగవాన్ దాస్, కోటేశ్వరరావు, రామ్ ధన్, విజయమ్మ పాపయ్య, క్రిష్ణ, అంజయ్య,సుక్య,రవి,శక్షిత, వెంకన్న, భాస్కర్, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు

# ప్రచండ భానుడు



అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్ర వ్యాప్తంగా సూరీడు ప్రచండ భానుడుగా మారడంతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. ఎండలతోపాటు పెద్దయెత్తున వడగాడ్పులు వీస్తున్నాయి. రాష్ట్రంలో అత్యధికంగా బుధవారం నంద్యాల జిల్లా గోనవరంలో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ నెలలో ప్రస్తుతం నమోదైన ఉష్ణోగ్రతే అత్యధికమని ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా గొల్లవిడిపిలో 43.8 డిగ్రీలు, వైఎస్ఆర్ జిల్లా మద్దూరులో 43.6 డిగ్రీలు, కర్నూలు జిల్లా తోవిలో 42.9 డిగ్రీలు, పల్నాడు జిల్లా నర్మలపాడులో 42.8 డిగ్రీలు, నెల్లూరు జిల్లా ఉదయగిరిలో 42.5 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదల!



అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదో తరగతి పరీక్ష ఫలితాలు ఇవాళ విడుదలయ్యాయి. బుధవారం ఉదయం 10 గంటలకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఫలితాలను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు.అదేవిధంగా ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షా ఫలితాలను కూడా విడు దల చేశారు. విద్యార్థులు తమ ఫలితాలను https://results.bse.ap.gov.in/ వెబ్‌సైట్‌తో పాటు 'మన మిత్ర' వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. మన మిత్ర' వాట్సాప్ నెం. 95523 00009కు హాయ్ అని మెసేజ్ పంపి, విద్యా సేవలను సెలెక్ట్ చేసి, ఆపై ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఎంచుకోవాలి. అభ్యర్థి హాల్ టికెట్ నెంబర్ నమోదు చేస్తే, ఫలితాలు పీడీఎఫ్ రూపంలో డౌన్‌లోడ్ అవుతాయి. తాజాగా విడుదలైన పది తరగతి ఫలితాల్లో 81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అందులో అబ్బాయిలు 78.31 శాతం ఉండగా, అమ్మాయిలు 84.09 శాతం ఉత్తీర్ణత సాధించారు.కాగా, మార్చి 17 నుంచి మార్చి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 3,450 పరీక్షా కేంద్రాల్లో టెన్త్ పబ్లిక్ పరీక్షలను నిర్వహించారు. మొత్తం 6,19,275 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అందులో 3,17,939 మంది బాలురు, 3,05,153 మంది బాలికలు ఉన్నారు. వారిలో 5,64,064 మంది విద్యార్థులు ఇంగ్లిష్ మీడియం చెందిన వారు ఉండగా.. తెలుగు మీడియంలో వారు 51,069 మంది విద్యార్థులు ఉన్నారు.

# సిద్దిపేట జిల్లాలో గాలివాన బీభత్సం




సిద్దిపేట నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం పలుచోట్ల పడిన పిడుగులు ఓ మహిళకు గాయాలు సిద్దిపేట/ చేర్యాల/కోహెడ : సిద్దిపేట జిల్లాలో మంగళవారం సాయంత్రం అకాల వర్షం, వడగండ్ల బీభత్సం సృష్టించాయి. పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోగా హుస్నాబాద్ మార్కెట్ యార్డులో ధాన్యం వరద నీటిలో కొట్టుకపోయింది. ఈదురుగాలులకు పలు ఇండ్ల పైకప్పులు లేచిపోగా మామిడి, వరి, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. ధూల్మిట్ట మండల కేంద్రంతో పాటు తొర్నాల, జాలపల్లి, ములుగు మండలం బస్వాపూర్ గ్రామాల్లో పిడుగులు పడ్డాయి. బస్వాపూర్ లో ఓ ఇంటిపై పిడుగుపడడంతో భవాని అనే మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. పలు గ్రామాల్లో స్తంభాలు విరిగిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ధూల్మిట్ట మండలంలో తహసీల్దారు మధుసూదన్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జగదేవపూర్, తిమ్మాపూర్, దౌలాపూర్, మునిగడప, వట్టిపల్లి, లింగారెడ్డిపల్లి, బీజీ వెంకటాపూర్ గ్రామాల్లో మామిడి తోటలో కాయలు నేలరాలగా, జగదేవపూర్ లో హోల్ సెల్ చెప్పుల దుకాణం షెడ్ కుప్పకూలింది. పలుచోట్ల పెద్ద పెద్ద చెట్లు నేలకొరిగాయి. కోహెడ మండలం వెంకటేశ్వరపల్లి లో షేక్ మదర్ కు చెందిన ఇంటి పై కప్పు రేకులు కొట్టుకుపోయాయి.

# ఉగ్రదాడిలో ఇద్దరు ఎపి వాసులు మృతి



నివాస్ న్యూస్ ప్రతినిధి

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారిలో మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు ఉన్నారు. వారిలో ఒకరిది శ్రీకాకుళం జిల్లా కాగా, రిటైర్‌మెంట్ అనంతరం విశాఖలో నివసిస్తున్నారు. మరొకరు నెల్లూరు జిల్లాకు చెందిన వారు. వీరి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మృతుల కుటుంబభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లాకు చెందిన జరజాపు సత్య చంద్రమౌళి ప్రస్తుతం విశాఖలోని బీచ్ రోడ్డులో నివాసం ఉంటున్నారు. ఈ నెల 18న ఆయన పుట్టినరోజు కావడంతో విశాఖకు చెందిన మూడు కుటుంబాలతో కలిసి ఈ నెల 16న ట్రావెల్ ఏజెంట్స్ ద్వారా జమ్మూ కాశ్మీర్ విహారయాత్రకు వెళ్లారు. షెడ్యూల్ ప్రకారం 25న విశాఖకు వారు తిరిగి రావాల్సి ఉంది. టూర్‌కు వెళ్లిన వారిలో చంద్రమౌళితోపాటు అప్పన్న, శశిధర్ కుటుంబాలు ఉన్నాయి. మంగళవారం మధ్యాహ్నం 1:30 గంటల ప్రాంతంలో వారు పహల్గాం చేరుకున్నారు. ఆ సమయంలోనే ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. కాల్పుల నుంచి తప్పించుకునేందుకు చంద్రమౌళి ప్రయత్నించినా ఆయనను వెంటాడి చంపినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. చంద్రమౌళి మృతి సమాచారం తెలుసుకున్న ఆయన కుటుంబసభ్యులు మంగళవారం రాత్రి శ్రీనగర్ బయలుదేరి వెళ్లారు. ఆయనకు భార్య నాగమణి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమార్తెలు అమెరికాలో ఉంటున్నారు. గురువారం సాయంత్రానికి వారు విశాఖ చేరుకునే అవకాశం ఉంది. శుక్రవారం చంద్రమౌళి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

ఉగ్రదాడికి బలైన వారిలో నెల్లూరు జిల్లా కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదనరావు(45) ఉన్నారు. ఆయన బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. భార్య, పిల్లలతో కలిసి జమ్మూకాశ్మీర్‌కు వెళ్లారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయారు.. ఆయన శరీరంలో 42 బుల్లెట్లు దిగబడినట్లు సమాచారం. మధుసూదనరావుకు భార్య కామాక్షి, కుమార్తె మేధు, కుమారుడు దత్తు ఉన్నారు

# ఉగ్రదాడి పై మూల్యం చెల్లించక తప్పదూ





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 23,నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్ జిల్లా : కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా లో ఎన్టీఆర్ సర్కిల్ నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాశ్మీర్ లోని పహాల్గం లో నిన్న ఆర్మీ దుస్తుల వేషంలో వచ్చి విచక్షణారహితంగా పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులను అంత ముందు ఇస్తామని గతంలో కార్గిల్ దారా బుద్ధి చెప్పిన కూడా ఊరి ద్వారా బుద్ధి చెప్పిన

కూడా భారతదేశాన్ని అతిలోకలం చేయాలని హిందువులు మీరా అని అడిగి నిలబెట్టి దారుణంగా కాల్చి చంపడాన్ని దారుణమని అని భారత పౌరులపై జరిగిన ఉగ్రదాడి పై మూల్యం చెల్లించక తప్పదని దానికి రెట్టింపుగా చర్యలు తీసుకుంటున్నామని బిజెపి ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు ,

# నకిలీ హిజ్రాలు ప్రజలకు ఏవైనా ఇబ్బందులకు గురి చేసినా కఠిన చర్యలు తప్పవు





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 23,నివాస్ న్యూస్ ప్రతినిధి:-మేడ్చల్ జిల్లా : కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో హిజ్రాలము అని చెబుతూ ఇండ్లలో జరిగే శుభా కార్యాలకు వెళ్ళి అక్రమ వసూళ్లకు పాల్పడుతు,ప్రజలను బయభ్రాంతులకు గురి చేస్తున్న నకిలీ హిజ్రాలను అదుపులోకి తీసుకుని , విచారన జరిపి అనంతరం వారిని కాప్రా తహశీల్దారు ముందు బైండ్ ఓవర్ చేశారు. ఈ సందర్భంగా సీఐ భాస్కర్ రెడ్డి వారు అక్రమ వసూళ్లకు పాల్పడినా, ప్రజలకు ఏవైనా ఇబ్బందులకు గురి చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఒక్కటైన కాశ్మీర్ అంతటా హైఅలెర్ట్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22

ఎఉద్దేశ్యంతో ఉగ్రవాదులు దాడులు చేశారో తెలియదు కానీ కాశ్మీరీల నుంచే ఈ దారుణ మారణ కాండకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. కాశ్మీరీలు ఒక్కటి అయ్యారు. స్వచ్ఛందంగా వారంతా బంద్ పాటిస్తున్నారు. వ్యాపారులు, ఇతర వర్గాలతో పాటు స్థానిక ప్రజలు అంతా ఉగ్ర దాడిని ఖండిస్తూ రోడ్ల పైకి రావడం మారిన కాశ్మీర్ దృశ్యాన్ని ఆవిష్కరిస్తోంది. నిజానికి చూస్తే భారత్ లో కాశ్మీర్ అంతర్భాగం అంటూ ఆరేళ్ళ క్రితం 370 అధికరణను తొలగించారు. స్వయం ప్రతిపత్తిని రద్దు చేసి దేశంతో కాశ్మీర్ ని పూర్తిగా కలిపారు. దీని మీద మొదట ఎలాంటి భిన్న వాదనలు ఉన్నా గడచిన ఆరేళ్ళ కాలంలో కాశ్మీరులో సామాజిక ఆర్ధిక జీవనం మెరుగు పడింది. దేశం నలుమూలల నుంచి కాశ్మీర్ కి పర్యాటకులు పెద్ద ఎత్తున రావడంతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగాయి. అంతే కాదు వ్యాపారాలు విస్తరించాయి ఒక విధంగా లా అండ్ ఆర్డర్ కంట్రోల్ అయింది. యాక్టివిటీ బాగా పెరిగింది. దాంతో స్థానికంగా ఉన్న అత్యధిక శాతం ప్రజలకు ఇదంతా బాగానే ఉంది. ఈ నేపథ్యంలో ఉగ్ర దాడి జరగడంతో స్థానిక ప్రజలు ఆగ్రహావేశాలకు లోను అవుతున్నారు. దీని వల్ల బయట సమాజం ప్రజలు కాశ్మీర్ కి రారని నమ్మరని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక చూస్తే కనుక ఏ ఏటికి ఆ ఏడు కాశ్మీర్ కి వెళ్ళే పర్యాటకుల సంఖ్య బాగా పెరుగుతోంది. గత ఏడాది చూస్తే కనుక మూడు కోట్ల మందికి పైగా టూరిస్టులు కాశ్మీర్ ని సందర్శించారు అన్న లెక్కలు ఉన్నాయి. ఇంతలా ఆదాయం వ్యాపారం బాగా పెరిగిన నేపథ్యంలో మళ్ళీ పాత కాశ్మీర్ ని చూపించాలనుకున్న ఉగ్ర మూకలు చేసిన ఈ వికృత చేష్టలు వల్ల సగటు కాశ్మీరీలు మండిపడుతున్నారు. దాంతో వారే పాకిస్థాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలు చేస్తూ రోడ్ల మీదకు రావడం జరిగింది. దీంతో అక్కడ ఉన్న రాజకీయ పార్టీలు కాశ్మీర్ కి ప్రత్యేక ప్రతిపత్తిని పునరుద్ధరించాలని నిత్యం డిమాండ్ చేసే వారు వివిధ వర్గాలు అంతా కూడా ఈ ఉగ్ర దాడిని ఖండించడం జరిగింది. అంతే కాదు వారంతా కూడా బంద్ కి పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించాల్సి వచ్చింది. ఇది మారిన కాశ్మీర్



రాజకీయ ముఖ చిత్రాన్ని స్పష్టం చేస్తోంది. ఆరేళ్ళుగా కాశ్మీర్ లో జరిగిన అభివృద్ధికి లా అండ్ ఆర్డర్ కంట్రోల్ కి ఇది ఒక అచ్చమైన నిదర్శనం అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే కాశ్మీర్ సోదరులకు సాయం చేస్తామని ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ ప్రకటించడం ఆ వెంటనే ఉగ్ర దాడులు జరగడంతో కాశ్మీరీలు అంతా పాక్ మీద విరుచుకుపడుతున్నారు. భారత్ నుంచి కాశ్మీర్ ని వేరు చేయాలని చూసిన పాక్ కానీ లేదా తెర వెనక శక్తులకు కానీ ఈ పరిణామాలు మింగుడుపడటం లేదు అని అంటున్నారు. మరో వైపు చూస్తే కాశ్మీర్ లో స్థానిక ఉగ్ర వాదులు బాగా తగ్గిపోయారు. ఎక్కువ మంది విదేశీ ఉగ్రవాదులే ఉన్నారని అంటున్నారు. అయితే వారికి కొంతమంది నుంచి ఎంతో కొంత సాయం లభిస్తోంది అన్నది ఉన్నప్పటికీ మునుపటిలా కాశ్మీర్ లో భయోత్పాతం క్రియేట్ చేసి అక్కడ ప్రజలను తమ వైపునకు తిప్పుకునే సన్నివేశం అయితే ఇపుడు లేదనే అంటున్నారు. ఇవన్నీ ఇలా ఉంటే కాశ్మీర్ నుంచే పాక్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్లు రావడం కూడా ఇక్కడ ప్రత్యేకంగా గమనించాలి. ఈ విధంగా ఉగ్ర దాడుల వల్ల దాయాది వ్యూహాలు ఏమైనా బూమరాంగ్ అయింది అని అంటున్నారు. ఇంకో వైపు కాశ్మీర్ మొత్తానికి సంబంధించి హైఅలెర్ట్ ప్రకటించారు. అనేఅ ప్రాంతాల్లో భారీగా భద్రతా దళాలను రంగంలోకి దించారు. అన్ని చోట్లా చెక్ పోస్టులా ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్ లో చీమ చిటుక్కుమన్నా క్షణాల్లో తెలుసుకునే పరిస్థితి ఉంది. ఉగ్ర మూకల కోసం కూంబింగ్ స్టార్ట్ అయింది. పరిస్థితి అయితే నివురు గప్పిన నిప్పులా ఉంది అని చెప్పాల్సి ఉంది.

# వేట మొదలైంది ఆపేదెవడు

## కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులను చుట్టుముట్టిన భద్రత బలగాలు?

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో ఉగ్ర దాడికి ప్రతీకారం తీర్చుకోవడానికి భద్రతా దళాలు వేటను ముమ్మరం చేశాయి. దక్షిణ కాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలోని టాంగ్‌మార్గ్ ప్రాంతంలో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతుందని అధికారులు తెలిపారు. టాంగ్‌మార్గ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు నిర్దిష్ట సమాచారం అందడంతో భద్రతా దళాలు ఆ ప్రాం తాన్ని చుట్టుముట్టాయని ఒక అధికారి తెలిపారు. అనుమానిత ప్రదేశాన్ని భద్రతా దళాల చుట్టు ముట్టడంతో.. లోపల దాక్కున్న ఉగ్రవాదులు దళాలపై కాల్పులు జరిపారు. దీనికి ప్రతిగా ఎదురు కాల్పులు జరిగాయి. ప్రస్తుతం ఇరు వర్గాల మధ్య కాల్పులు కొనసాగుతున్నా యని అధికారులు చెబు తున్నారు. పహల్గామ్‌లో పర్యాటకుల బృందంపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మంది పౌరులను చంపి, అనేక మందిని గాయపరిచిన ఒక రోజు తర్వాత ఈ ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ జరిగింది.

దాడి వెనుక పాకిస్తాన్ ప్రమేయం బయటపడింది

పహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ ప్రమేయం స్పష్టంగా బయటపడింది. అమాయక పౌరులను కాల్చి చంపింది పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులే.. అంతేకాదు వాళ్లకు ఆదేశాలు కూడా పాకిస్తాన్ నుంచే వచ్చాయి.. హైబ్రిడ్ టెర్రరిస్టులతో పాకిస్తాన్ ఈ ఘాతుకానికి పాల్పడింది. లష్కర్ స్లీపర్‌సెల్ టి ఆర్ ఎఫ్ పహల్గామ్‌లో నరమేథం సృష్టించింది. 2024లో ఆర్మీ క్యాంప్‌పై



దాడి చేసిన ఉగ్ర వాదుల బ్యాచే పహల్గామ్ లో టూరిస్టులను ఊచకోత కోసింది. ఆ దాడి తరువాత సైలెంట్ ఉన్న ముష్కర మూక పహల్గామ్‌లో పంజా విసిరింది. హైబ్రిడ్ టెర్రర్ బ్యాచ్‌లో సభ్యులపై నిఘా వర్గాల దగ్గర కచ్చితమైన సమా చారం లేదు. టార్గెట్‌ను ఫినిష్ చేసిన తరువాత ఈ బ్యాచ్ చాలా కాలం సైలెంట్‌గా ఉంటుంది. టీమ్ సభ్యులు విడిపోయి మళ్లీ కలుస్తారు.. ఉగ్రవాద కార్యకలాపాలకు దూరంగా ఉంటారు.. తరువాత పాకిస్తాన్ నుంచి ఆదేశాలు రాగానే మళ్లీ దాడులు మొదలుపెడు తారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా కొనసాగుతోంది ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జీహెచ్?ఎంసీ ప్రధాన కార్యాలయంలో పోలింగ్ నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్?ఎస్ పోటీకి దూరంగా ఉండటంతో బీజేపీ అభ్యర్థి గౌతంరావు, ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి మాత్రమే బరిలో నిలిచారు. ఈ ఎన్నికలో మొత్తం 112 మంది ఓటర్లు ఉండగా 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు ఉన్నారు. హైదరాబాద్ జిల్లాకు చెందిన కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఓటు హక్కు వేసేందుకు తరలి వస్తున్నారు. 500మందితో ఎన్నికల ఏర్పాట్లు : పోలింగ్ కేంద్రంలో ఓ మైక్రో అబ్జర్వర్ తో పాటు, ఓ కౌంటింగ్ సూపర్ వైజర్, ఇద్దరు సహాయకులతో ఓ బృందాన్ని ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరగనున్న ఈ పోలింగ్‌కు ఎక్స్ అఫిషియో సభ్యుల కోసం ఒక పోలింగ్ కేంద్రం, కార్పొరేటర్లకు మరో కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ ఎన్నిక కోసం 250 మంది పోలీసుల బందోబస్తుతో పాటు మొత్తం 500 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నారు.

# వచ్చే నెల నుంచి గ్రామ పరిపాలన అధికారులు




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

రైతుల భూముల సర్వే కోసం 6 వేల మంది లైసెన్సుడ్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10, 695 మందిని వచ్చే నెల మొదటివారం నుంచి పంపించనున్నా మని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రతి రైతుకు ఆధార్ లాగే భూధార్ కార్డును ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వను న్నామని చెప్పారు. గతం లో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమ యంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకు రావడం జరిగిందన్నారు. భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని భూ సమస్య లన్నింటినీ పరి ష్కరిస్తా మని ప్రకటించారు.. ఇవాళ నల్గొండ జిల్లా చందంపేట మండలం, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడారు. భూ సమస్యల పరిష్కా రానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నం. వచ్చే నెల 1 నుంచి గ్రామపరినపాలనాధికా రుల నియామక చర్యలు ప్రారంభమవుతాయి. జూన్ 2 నుంచి పైలెట్ మండలాల్లో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తాం భూభారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులకు, భూములున్న ఆసాముల కోసం తీసు కొచ్చింది' అని తెలిపారు.

# ప్రపంచ పుస్తక దినోత్సవం... రోజు. ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ.




నివాస్ న్యూస్ టేకులపల్లి

ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఇంగ్లీష్, లెక్కలు సబ్జెక్ట్ ల్లో ప్రాక్టీస్ చేసుకునే విధంగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఎస్ జి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ చేతుల మీదుగా జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ ఉమెన్స్ గిల్డ్ జిల్లా కో -ఆర్డినేటర్ ఎం.జ్యోతి రాణి, ఇన్చార్జి హెచ్ఎం జరపల పద్మ, ఐఆర్పి టీచర్ నీరజ షారోన్, అంగన్వాడీ టీచర్స్ విజయ లక్ష్మి,విజయ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీజాపూర్ జిల్లాలో మరోసారి ఎదురు కాల్పులు



చత్తీస్ ఘడ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

తెలంగాణ –ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దుల్లో మంగళవారం అలజడి రేగింది, ములుగు జిల్లాలోని కర్రే గుట్టలను 200 మంది భద్రత బలగాలు చుట్టు ముట్టాయి. మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో ఈ ఆపరేషన్ మొదలుపెట్టారు మావోయిస్టులను ఏరి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. భద్రతా బలగాలు మావోలపై ఉక్కు పాదం మోపుతున్నాయి. తాజాగా ఈరోజు ఉదయం బీజాపూర్ జిల్లా బేధారే పోలీస్ స్టేషన్ పరిధిలోని కేర్పె–తొడ్సంపార అటవీ ప్రాంతంలో మావోయిస్టు లకు భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జరిగిన ఎన్కౌంటర్లో గుండిపురి ఆర్ పి.సి.మిలిషియా ప్లాటూన్ కమాండర్ వెల్లా వాచమ్ అనే మావోయిస్టు మృతి చెందాడు ఇతనిపై మూడు లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఛత్తీస్గఢ్ సాయుధ దళాల 7వ బెటాలియన్, కంపెనీ క్యాంప్ నూగూర్ తోడ్సం పార అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని సమాచారం మేరకు భద్రతాబలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సమయంలో మావోయి స్టులు ఎదురుపడడంతో ఇరు వర్గాల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. కాల్పులు అనంతరం ఆ ప్రాంతంలో గాలిస్తుండగా మావోయిస్టు మృతదేహం లభించింది. సంఘటన స్థలంలో 303 రైఫిల్ తో పాటు భారీ ఎత్తున మందు గుండు సామాగ్రినీ స్వాధీన పరుచుకున్నారు.

# జమ్ము కాశ్మీర్ టెర్రర్ చంపమని వేడుకున్నాపోయి మోడీకి చెప్పు అన్నారు




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

జమ్ముకశ్మీర్‌లోని పెహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో కర్ణాటకలోని శివమొగ్గకు చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి మంజునాథ్ కూడా ఉన్నారు. తన భార్య కళ్లెదుటే మంజునాథ్‌ను ముష్కరులు కిరాతకంగా కాల్చి చంపారు. కాగా.. కళ్లముందే భర్తను చంపుతున్న భయానక అనుభవాన్ని ప్రత్యక్ష సాక్షి అయిన మంజునాథ్ భార్య పల్లవి మీడియాకు వివరించారు. ' ట్రిప్ కోసం నా చిన్న కుమారుడిని తీసుకుని నేను, నాభర్త మంజునాథ్ బైసరన్ ప్రాంతానికి వచ్చాం. మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. మేము పెహల్గామ్‌లో ఉన్నాము. ముగ్గురు, నలుగురు సాయుధులు మాపైన దాడి చేశారు. నా భర్తపై కాల్పులు జరిపారు. ఆయన అక్కడికక్కడే చనిపోయారు. నా భర్తను చంపేశారు.. నన్ను కూడా చంపేయండి అని వారిని అర్థించాను. నిన్ను చంపం. ఈ విషయాన్ని మోడీకి చెప్పు అని హేళన చేస్తూ ఆ దుండగుల్లోని ఒకరు అన్నాడు' అని పల్లవి వివరించారు. మంజునాథ్ మామ మాధవ్ మూర్తి మీడియాతో మాట్లాడుతూ.. "అతని కొడుకు 12వ తరగతి పరీక్షల్లో 98 శాతం మార్కులు సాధించాడు. అందుకే అతను తన కుటుంబాన్ని జమ్ముకశ్మీర్ కు తీసుకెళ్లాడు. ఉగ్రవాదులు దాడి చేసినప్పుడు వారు పానీపూరీ తింటున్నారు." అని చెప్పుకొచ్చారు.

అమిత్ షా పరామర్శ

జమ్ముకశ్మీర్ ఉగ్రదాడిలో ప్రాణాలతో బయటపడిన వారిని, బాధితుల కుటుంబాలను కేంద్ర హెూంమంత్రి అమిత్ షా బుధవారం పరామర్శించారు. ఈ నేపథ్యంలో ఉగ్రదాడి మృతులకు శ్రీనగర్‌లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలతో మాట్లాడి ఓదార్చారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారు చేతులు జోడించి కన్నీళ్లు పెట్టుకున్న వీడియో వైరల్ గా మారింది.

# ఐక్య తల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో పట్టెడన్నం కార్యక్రమం




నివాస్ న్యూస్ కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐక్య తల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో తమిళనాడు ఐఐటి ఫ్యాకల్టీ మాటేటి ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవస్థాపకులు మారుతి రత్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల బిక్షపతి,రుద్రోజు మోహన్ చారి,బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు. అన్నదాన మహాదానం పట్టణంలో అభాగ్యులకు అన్నార్థులకు అన్నదానం చేయుటకు దాతలు ముందుకు రావాలని మరియు బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని సహకరించిన మాటేటి ప్రవీణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉగ్రదాడికి తీవ్ర నిరసన... నలుపు రంగులో ఫ్రంట్ పేజీలు ఉగ్రదాడికి తీవ్ర నిరసన. నలుపు రంగులో ఫ్రంట్ పేజీలు ప్రచురించిన కశ్మీరీ వార్తాపత్రికలు

## కశ్మీర్ లో నరమేధం
## ఉగ్రవాద దుశ్చర్యకు 28 మంది బలి
## నెత్తురోడిన పహల్గామ్
## ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన కశ్మీర్ పత్రికలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘోర ఉగ్రవాద దాడికి నిరసనగా అక్కడి ప్రధాన వార్తాపత్రికలు అసాధారణ రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశాయి. బుధవారం నాడు అనేక ప్రముఖ ఆంగ్ల, ఉర్దూ దినపత్రికలు తమ మొదటి పేజీలను నలుపు రంగులో ప్రచురించి, దాడి పట్ల తీవ్ర ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. ఈ దాడిలో అత్యధికులు పర్యాటకులు కాగా, మొత్తం 28 మంది ప్రాణాలు కోల్పోయారు, అనేక మంది గాయపడ్డారు. ఇటీవలి కాలంలో కశ్మీర్ లోయలో జరిగిన అత్యంత దారుణమైన దాడులలో ఇది ఒకటిగా నిలిచింది. ఈ భయానక ఘటనకు వ్యతిరేకంగా గ్రేటర్ కాశ్మీర్, రైజింగ్ కాశ్మీర్, కాశ్మీర్ ఉజ్మా, ఆఫ్తాబ్, తమీల్ ఇర్షాద్ వంటి ప్రముఖ పత్రికలన్నీ ఏకతాటిపై నిలిచాయి. తమ సంప్రదాయ డిజైన్లను పక్కనపెట్టి, ముఖచిత్రాలను పూర్తిగా నల్ల రంగులోకి మార్చాయి. వార్తల శీర్షికలు, సంపాదకీయాలను తెలుపు, ఎరుపు రంగు అక్షరాలతో ముద్రించాయి. ఇది దాడి బాధితులకు సంఘీభావంగా, ఉగ్రవాద చర్యకు తీవ్ర నిరసనగా నిలిచింది. "ఘోరంకాశ్మీర్ చిద్రం, కాశ్మీరీలు దుఃఖితులు" అనే ప్రధాన శీర్షికను గ్రేటర్ కాశ్మీర్ పత్రిక తన నల్ల ముఖచిత్రంపై తెల్ల అక్షరాలతో ప్రముఖంగా ప్రచురించింది. దాని కింద ఎరుపు రంగులో "పహల్గామ్‌లో భయంకర ఉగ్రదాడిలో 26 మంది మృతి" అని ఉప శీర్షికను ఇచ్చింది. "పచ్చిక బయళ్లలో ఊచకోత కశ్మీర్ ఆత్మను రక్షించండి" అనే పేరుతో అదే పత్రిక రాసిన సంపాదకీయం అమాయకుల ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. "భూతల స్వర్గం"గా తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందేందుకు ప్రయత్నిస్తున్న జమ్మూ కాశ్మీర్‌పై ఈ సంఘటన చీకటి నీడలను పడేసిందని ఆవేదన వ్యక్తం చేసింది. "ఈ హేయమైన చర్య కేవలం అమాయకులపై దాడి మాత్రమే కాదు, కాశ్మీర్ అస్తిత్వానికి, విలువలైన ఆతిథ్యం, ఆర్థిక వ్యవస్థ, పెళుసుగా ఉన్న శాంతికి ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి. ఈ క్రూరత్వాన్ని కాశ్మీర్ ఆత్మ ముక్తకంఠంతో ఖండిస్తోంది. అందాన్ని చూడటానికి వచ్చి విషాదాన్ని ఎదుర్కొన్న బాధితుల కుటుంబాలకు హృదయపూర్వక సంతాపం తెలియజేస్తోంది" అని సంపాదకీయం పేర్కొంది. సుందరమైన బేతాబ్ వ్యాలీ వంటి పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు దాడి చేయగలగడం భద్రతా లోపాలను ఎత్తి చూపుతోందని సంపాదకీయం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. "పరిమిత ప్రవేశం ఉన్న ప్రదేశంలో ఇంతటి ఉగ్రదాడి జరగడం నిఘా, సమన్వయ లోపాన్ని సూచిస్తోంది. ఇది మేల్కొలుపు కావాలి" అని హెచ్చరించింది. "కాశ్మీర్ ప్రజలు చాలా కాలంగా హింసను భరిస్తున్నారు, అయినా వారి స్ఫూర్తి చెక్కుచెదరలేదు. ఈ దాడి విభజనకు దారితీయకూడదు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనల్ని ఏకం చేయాలి. దృఢ సంకల్పంతో మాత్రమే మన భూమి భవిష్యత్తును కాపాడుకోగలం" అని పేర్కొంది.

కశ్మీర్ లో నరమేధ ఉగ్రవాద దుశ్చర్యకు 28 మంది బలి నెత్తురోడిన పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన




కశ్మీర్ పత్రికల జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘోర ఉగ్రవాద దాడికి నిరసనగా అక్కడి ప్రధాన వార్తాపత్రికలు అసాధారణ రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశాయి. బుధవారం నాడు అనేక ప్రముఖ ఆంగ్ల, ఉర్దూ దినపత్రికలు తమ మొదటి పేజీలను నలుపు రంగులో ప్రచురించి, దాడి పట్ల తీవ్ర ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. ఈ దాడిలో అత్యధికులు పర్యాటకులు కాగా, మొత్తం 28 మంది ప్రాణాలు కోల్పోయారు, అనేక మంది గాయపడ్డారు. ఇటీవలి కాలంలో కశ్మీర్ లోయలో జరిగిన అత్యంత దారుణమైన దాడులలో ఇది ఒకటిగా నిలిచింది. ఈ భయానక ఘటనకు వ్యతిరేకంగా గ్రేటర్ కాశ్మీర్, రైజింగ్ కాశ్మీర్, కాశ్మీర్ ఉజ్మా, ఆఫ్తాబ్, తమీల్ ఇర్షాద్ వంటి ప్రముఖ పత్రికలన్నీ ఏకతాటిపై నిలిచాయి. తమ సంప్రదాయ డిజైన్లను పక్కనపెట్టి, ముఖచిత్రాలను పూర్తిగా నల్ల రంగులోకి మార్చాయి. వార్తల శీర్షికలు, సంపాదకీయాలను తెలుపు, ఎరుపు రంగు అక్షరాలతో ముద్రించాయి. ఇది దాడి బాధితులకు సంఘీభావంగా, ఉగ్రవాద చర్యకు తీవ్ర నిరసనగా నిలిచింది. ఘోరం కాశ్మీర్ చిద్రం, కాశ్మీరీలు దుఃఖితులు" అనే ప్రధాన శీర్షికను గ్రేటర్ కాశ్మీర్ పత్రిక తన నల్ల ముఖచిత్రంపై తెల్ల అక్షరాలతో ప్రముఖంగా ప్రచురించింది. దాని కింద ఎరుపు రంగులో పహల్గామ్‌లో భయంకర ఉగ్రదాడిలో 26 మంది మృతి" అని ఉప శీర్షికను ఇచ్చింది. పచ్చిక బయళ్లలో ఊచకోత %-% కశ్మీర్ ఆత్మను రక్షించండి" అనే పేరుతో అదే పత్రిక రాసిన సంపాదకీయం అమాయకుల ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. "భూతల స్వర్గం"గా తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందేందుకు ప్రయత్నిస్తున్న జమ్మూ కాశ్మీర్‌పై ఈ సంఘటన చీకటి నీడలను పడేసిందని ఆవేదన వ్యక్తం చేసింది. "ఈ హేయమైన చర్య కేవలం అమాయకులపై దాడి మాత్రమే కాదు, కాశ్మీర్ అస్తిత్వానికి, విలువలైన ఆతిథ్యం, ఆర్థిక వ్యవస్థ, పెళుసుగా ఉన్న శాంతికి ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి. ఈ క్రూరత్వాన్ని కాశ్మీర్ ఆత్మ ముక్తకంఠంతో ఖండిస్తోంది. అందాన్ని చూడటానికి వచ్చి విషాదాన్ని ఎదుర్కొన్న బాధితుల కుటుంబాలకు హృదయపూర్వక సంతాపం తెలియజేస్తోంది" అని సంపాదకీయం పేర్కొంది. సుందరమైన బేతాబ్ వ్యాలీ వంటి పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు దాడి చేయగలగడం భద్రతా లోపాలను ఎత్తి చూపుతోందని సంపాదకీయం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. "పరిమిత ప్రవేశం ఉన్న ప్రదేశంలో ఇంతటి ఉగ్రదాడి జరగడం నిఘా, సమన్వయ లోపాన్ని సూచిస్తోంది. ఇది మేల్కొలుపు కావాలి" అని హెచ్చరించింది. కాశ్మీర్ ప్రజలు చాలా కాలంగా హింసను భరిస్తున్నారు, అయినా వారి స్ఫూర్తి చెక్కుచెదరలేదు. ఈ దాడి విభజనకు దారితీయకూడదు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనల్ని ఏకం చేయాలి. దృఢ సంకల్పంతో మాత్రమే మన భూమి భవిష్యత్తును కాపాడుకోగలం" అని పేర్కొంది.

# మన ఆర్మీ డ్రెస్ వేసుకొని వెతికి మరి గుర్తుపట్టి కాల్పులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23

కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన తర్వాత పత్తా లేకుండా అంతరించి పోవలసిన ఉగ్రవాదం మన జమ్మూ కాశ్మీర్ లోకి ప్రవేశించి మన ఆర్మీ డ్రెస్ వేసుకొని వెతికి మరీ, గుర్తుపట్టిమరీ కాల్పులు జరిపిన హేయమైన చర్య– ప్రపంచానికి షాక్‌కు గురిచేసింది. ఉగ్రవాదులు ఆ ప్రాంతాన్నే ఎందుకు టార్గెట్ చేశారు. దీనికి సమాధానం అవసరం లేదు ప్రతీకార చర్య కావాలి అంతే. జమ్ముకశ్మీర్ కనీవినీ ఎరుగని వికృతమైన ఉగ్రవాద దాడి. మొత్తం 28 మందిని పొట్టనబెట్టుకున్న ఈ ఘాతుకంపై ఆసేతు హిమాచలం కుతకుత ఉడికిపోతోంది. పహల్‌గామ్ ఉగ్ర దాడిలో పాకిస్తాన్ కుట్ర బట్టబయలైంది.. పిరికి పందుల చర్యలో నా భర్తతో పాటే నన్ను చంపండి! నా కొడుకుని వదిలేయండి నన్ను చంపండి అంటూ వేడుకున్న మన భారత మహిళలు చూపిన దైర్యమే మనకిప్పుడు ప్రైమ్ టైం డిబేట్ అంతే. ముష్కరుల కోసం జల్లెడ పడుతున్న భద్రతా సంస్థలు అనుమానిత ఉగ్రవాదుల ఫోటోలతో పాటు వారి స్కెచ్‌లను విడుదల చేశాయి. ముగ్గురు ఉగ్రవాదులను ఆసిఫ్ ఫుజి, సులేమాన్ షా, అబు తల్హాగా గుర్తించారు. కాల్పులు జరిపిన మూకలో పాక్ ఆర్మీ రిటైర్డ్ జవాన్ ఆసిఫ్ ఉన్నట్లు గుర్తించారు. పహల్‌గామ్ ఉగ్రదాడి తర్వాత కీలక ఆధారాలను భద్రతా దళాలు సేకరిస్తు న్నాయి.. నరమేధానికి నలుగురు ఉగ్రవాదులు పాల్పడినట్లు పేర్కొంటు న్నారు. ఉగ్రవాదుల్లో ఆసిఫ్‌తోపాటు సులేమాన్, అబూ ఉన్నారని.. ఉగ్రవా దుల భాష, మాండలికం వివరాలను సేకరిస్తున్నారు. ప్రత్యక్షసాక్షుల నుంచి ఎన్ఐఏ బృందం పలు కీలక వివరాలను సేకరించింది. టెర్రరిస్టులు పష్తూన్ భాషలో మాట్లాడినట్లు గుర్తించారు.. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులతో ఈ నలుగురు టచ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఉగ్రవాదులంతా నిషేధిత ఉగ్రవాద సంస్థ




లష్కరే తోయిబా (ఎల్ఇటి) అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ సభ్యులుగా గుర్తించారు. కాగా. జమ్ము కాశ్మీర్‌లో 120 మందికి పైగా విదేశీ ఉగ్రవాదులు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం అందించింది. పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన భారత్‌లోకి చొరబడినట్టు గుర్తించారు. వీరికి స్థానికంగా 10 మంది ఉగ్రవాదులు సహకరిస్తు న్నారని.. కాశ్మీర్ లోయలో దాదాపు 75 మంది, జమ్మూ ప్రాంతంలో దాదాపు 50 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నట్టు గుర్తించారు. ఈ ఉగ్రవాదుల ఏరివేతకు భారీ ఆపరేషన్ చేపట్టేం దుకు సైనిక బలగాలు సమాయత్తమవుతున్నాయి హల్‌గామ్ ఉగ్ర దాడి ఘటనపై ప్రపంచం మొత్తం స్పందిస్తోంది.. పలు దేశాల అధినేతలు, అధ్యక్షులు, ప్రతినిధులు ఉగ్ర దాడి ఘటనను ఖండిస్తున్నారు. అమెరికా, రష్యాతోపాటు.. చాలా దేశాల అధినేతలు ఉగ్రదాడిని ఖండించి.. భారత్ కు అండగా నిలుస్తామని ప్రకటించారు.

# టీమ్ వర్క్‌తో జిల్లాను అగ్రభాగాన నిలపాలి

ఏలూరు . నివాస్ న్యూస్ ప్రతినిధి పేద ప్రజల సంక్షేమం కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లక్ష్య సాధనకు అధికారులంతా టీమ్‌వర్క్‌తో పని చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఏలూరు జిల్లాను ఐదో స్థానం నుంచి మూడో స్థానానికి తీసుకురావాలన్నారు. ల్యాండ్ అసైన్‌మెంట్‌లో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ప్రణాళికాబద్ధంగా ల్యాండ్‌బ్యాంక్ ఏర్పాటు చేసి పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు కల్పించాలన్నారు. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. పి–4 కింద ప్రతి కుటుంబంలో ఒకరికి ఉపాధి, వ్యాపారవేత్తగా తీసుకురావడానికి అనువైన పరిస్థితులు కల్పించాలన్నారు. జిల్లాలో వెదురుతో తయారుచేసే ఉత్పత్తులకు ఇతర జిల్లాల్లో మార్కెటింగ్ సదుపాయం కలిగేలా నైపుణ్య శిక్షణ అందించాలన్నారు. అవసరమైన వెదురు సరఫరాలో ఎటువంటి అవరోధాలూ లేకుండా అటవీశాఖ అధికారులు చూడాలన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ రెండో దశలోనూ లబ్దిదారులకు అందించడంలో ఎంపిడిఒలు, తహశీల్దార్లు సమిష్టిగా సమీక్షించాలన్నారు. హౌసింగ్ విషయంలోనూ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. తాగునీటి విషయంలో అత్యధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. దీనికోసం కలెక్టర్ వారి దగ్గర అందుబాటులో నిధులు ఉంచామన్నారు. పోలవరం ఆర్అండ్ఆర్ కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులకు ప్రాధాన్యతనిచ్చి నిధులు కేటాయించాలన్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లా అభివృద్ధే ధ్యేయంగా ప్రతినెలా రెండు, మూడు రోజులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని తెలిపారు.

# పోరిక లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మంత్రి సీతక్క





**హన్మకొండ నివాస్ న్యూస్ ఏప్రిల్ 23**

బుధవారంరోజు హన్మకొండలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తల్లి స్వర్గీయ పోరిక లక్ష్మీబాయి సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వారితో పాటు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, మాజీ మార్కెట్ చైర్మన్ రామ్ రెడ్డి,ములుగు మండల అధ్యక్షులు చంద్ పాషా,నల్లెల భరత్,వెంకటాపూర్ మండల అధ్యక్షులు సూర్యనారాయణ,వంగ రవి యాదవ్,లచ్చు పటేల్ తదితరులు ఉన్నారు.

# స్కావెంజర్స్ కి జీతాలు పెంచాలి: సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు.భూక్యా రమేష్

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**



ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్స్ కి జీతాలు పెంచాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు భూక్య రమేష్ డిమాండ్ చేశారు స్థానిక ఎంఈఓ కార్యాలయంలో క్లర్క్ శ్రీదేవికి వినతి పత్రాన్ని సిఐటియు నాయకులు స్కావెంజర్స్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ పది సంవత్సరాలుగా పనిచేస్తున్న స్కావెంజర్స్ కి ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల శుభ్రత, గార్డెనింగ్ పని మాత్రమే చేపించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ స్కావెంజర్స్ ని స్కూలు నిర్వహణ సంబంధించిన అన్ని పనులు చేపించుకొని వేతనాలు సరిగా చెల్లించకుండా నరకయాతన పెడుతున్న సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలని భూక్య రమేష్ డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వారి పనిని గుర్తించి కనీస వేతనాలు అమలు చేసి, పని భారాన్ని తగ్గించాలని వారు కోరారు. స్కావెంజర్ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో స్కావెంజర్స్ సిఐటియు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# 'వక్ఫ్' చట్ట సవరణకు వ్యతిరేకంగా మహిళల ర్యాలీ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కడప అర్బన్ : వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా కడప నగర పురవీధులు దద్దరిల్లాయి. వక్ఫ్ చట్టంలో చేసిన సవరణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మహిళలు పెద్ద ఎత్తున బుధవారం ర్యాలీ నిర్వహించారు. వక్ఫ్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీ నగరంలోని అల్మాస్‌పేట సర్కిల్ నుంచి ప్రారంభమై మట్టి పెద్దపులి వీధి, వన్‌టౌన్ సర్కిల్, గోకుల్ సర్కిల్ మీదుగా ఏడు రోడ్ల సర్కిల్ వరకు సాగింది. కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ వక్ఫ్ నల్ల చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేశారు. ఎండను సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో వక్ఫ్ పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ రిజ్వానా, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు భాగ్యమ్మ, వైసిపి మహిళా భాగం నాయకులు మరియం, ఎస్‌డిపిఐ నాయకులు సోఫియా ఖానం, సాజియా, పీస్ స్కూల్ జుబైదా ప్రసంగించారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక నల్ల చట్టాలను తీసుకొచ్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాబ్రీ మసీదు విధ్వంసం నుంచి త్రిపుల్ తలాక్, హిజాబ్, ఇప్పుడు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకొచ్చి ముస్లిములను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. వక్ఫ్ భూములను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా వక్ఫ్ చట్ట సవరణ చేసిందని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం ముస్లిముల ద్రోహి అని విమర్శించారు. వక్ఫ్ చట్ట సవరణకు అనుకూలంగా పార్లమెంటులో టిడిపి ఓటు వేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో బిజెపితో తెగతెంపులు చేసుకుని బయటపడినప్పుడే భవిష్యత్తు ఉంటుందని హెచ్చరించారు.

# 'దాడులు ఆపేందుకు ప్రయత్నించి ప్రాణాలు కోల్పోయిన గుర్రం స్వారీ యువకుడు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

శ్రీనగర్: ఉగ్రవాదులు తెగబడినపుడు ఆ ప్రాంతంలో ఉన్న వారెవరైనా తన, మన బేధం లేకుండా ఆ దాడులు ఆపేందుకు ప్రయత్నించారనడానికి ఈ ఘటనలే ఉదాహరణగా నిలుస్తున్నాయి. పర్యాటకులపై ముష్కరులు తూటాలు ఎక్కుపెట్టి కాల్పులు జరపటానికి సిద్ధమైనపుడు.. పాపం.. చంపొద్దు అంటూ ఓ గుర్రం స్వారీ యువకుడు ఆపడానికి ప్రయత్నించాడు. ఆ దుర్మార్గులు అతన్నీ వదల్లేదు. మరో చోట 11 మంది కుటుంబ సభ్యులను ఓ కాశ్మీరి వ్యాపారి సురక్షితంగా కాపాడారు. స్థానిక ఆటోడ్రైవర్లు, జనం పర్యాటకులకు అండగా నిలవటానికి ముందుకు రావటం గమనిరచదగ్గ విషయం.జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రదాడిని ఆపేందుకు ఓ గుర్రం స్వారీ యువకుడు సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా ప్రయత్నించాడని సిఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ఉగ్రవాదుల కాల్పుల్లో అతడు కూడా మరణించాడని చెప్పారు. బుధవారం నిర్వహించిన సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా అంత్యక్రియల్లో ఒమర్ అబ్దుల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో సిఎం మాట్లాడారు. 'ఏం చెప్పను? మా అతిథులు సెలవులకు వచ్చారు. దురదృష్టవశాత్తు వారిని శవపేటికల్లో పంపాల్సిన దుస్థితి. ఈ యువకుడు (షా) జీవనోపాధి కోసం చాలా కష్టపడ్డాడు. పని కోసం ఇంటి నుంచి వెళ్లాడు. దురదృష్టవశాత్తు అతడి మృతదేహాన్ని కూడా శవపేటికలో తిరిగి ఇచ్చాం' అని బాధపడుతూ తెలిపారు.

11 మంది కుటుంబ సభ్యులను కాపాడిన కాశ్మీరి వ్యాపారి

ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మహేంద్ర గఢ్ చిర్‌మిరీ, భరత్‌పూర్ ప్రాంతానికి చెందిన నాలుగు కుటుంబాలు వేసవి సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 18న చిన్నారులతో సహా విహార యాత్రకు వెళ్లాయి. 21న పహల్గాం పర్యటనకు వెళ్లినట్టు కుల్దీప్ బంధువు రాకేశ్ తెలిపారు.కొండచరియలు విరిగిపడడంతో రోడ్డుపై ట్రాఫిక్ నిలిచి పోయిందని, ఎక్కడి వారు అక్కడే ఆగిపోయారని వివరించారు. ఈ సమయంలోనే ఉగ్రదాడి జరగగా ఆ సమయంలో శివాన్ష్ జైన్, కుల్దీప్ స్తాపక్, అర్వీందర్ అగర్వాల్, హ్యాపీ బద్వాన్ కుటుంబాలకు చెందిన 11మంది అక్కడే ఉన్నారు. భయపడిన వారు పరుగులు తీసినట్లు వెల్లడించారు. వీరిని గమనించిన స్థానిక కాశ్మీరి వ్యాపారి నజకత్ అలీ సమయస్ఫూర్తిని ప్రదర్శించి, పర్యాటకులు 11 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించి కాపాడినట్లు తెలిపారు. నజకత్ అలీ ప్రతి ఏడాది శీతాకాలంలో ఉన్ని దుస్తులు విక్రయించేందుకు చిర్‌మిరికి వస్తుంటాడని వారు పేర్కొన్నారు.

# జగిత్యాల జిల్లా వరకట్న దాహానికి మరో యువతి బలి

## కొడిమ్యాలలో బుగ్గారం అమ్మాయి దారుణ హత్య?

**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 23**



పోలీసుల అదుపులో హంతకులు...? జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కొమ్ము జమున అనే యువతి కొడిమ్యాలలో వరకట్న దాహానికి బలైంది. గత ఏడాది క్రితం కొమ్ము జమున (అలియాస్ దుబ్బాక జమున) ను కోడిమ్యాల మండల కేంద్రానికి చెందిన దుబ్బాక రాహుల్ కు ఇచ్చి పెండ్లి చేశారు. పెండ్లి సమయంలో లాంఛనాల ప్రకారం సామాగ్రితో పాటు లక్షల్లో వరకట్నం కూడా ముట్ట చెప్పారు. అయినా అదనపు వరకట్నం పేరుతో తరచుగా జమునను పలు సార్లు వేధించారు. అంతే కాకుండా జమున భర్త రాహుల్ కు అక్రమ సంబంధాలు ఉన్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. వరకట్న హత్యకు గురైన జమున మృత దేహానికి బుధవారం జగిత్యాల ఏరియా ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించారు. బుధ వారం సాయంత్రం బుగ్గారంలో జమున మృత దేహంతో అంతిమ యాత్ర నిర్వహించి దహన సంస్కారాలు చేశారు. జమున తల్లి కొమ్ము పోసవ్వ తల కొరివి పెట్టారు. కోడిమ్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జగిత్యాల డీఎస్పీ డి.రఘు చందర్, మల్యాల సిఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్సై సందీప్ లు ప్రత్యక్షంగా హాజరై జమున హత్య కేసును శోధిస్తూ జమున హత్యకు గల బలమైన కారణాల కోసం పలు కోణాల్లో విచారణ జరుపుతున్నారు. జమున భర్త రాహుల్ తో పాటు అత్త - మామలను కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

# స్తంభించిన కాశ్మీరం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

శ్రీనగర్/న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా బుధవారం బంద్ పాటించారు. దీంతో కాశ్మీర్ లోయలో జనజీవనం స్తంభించింది. దుకాణాలు, వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంకులు, విద్యా సంస్థలు మూతపడ్డాయి. కాగా కాశ్మీర్ లోయలో ఉగ్రవాద దాడులకు వ్యతిరేకంగా ప్రజా జీవనం స్తంభించిపోవడం గత 35ఏళ్ళలో ఇదే మొదటిసారి. ఉగ్రవాదులు మంగళవారం జరిపిన దాడిలో 28 మంది ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడిన విషయం తెలిసిందే.శ్రీనగర్‌లోనూ, లోయలోని ఇతర ప్రాంతాలలోనూ ప్రభుత్వ వాహనాలు నామమాత్రంగానే కన్పించాయి. ప్రైవేటు వాహనాలు మాత్రం మామూలుగానే తిరిగాయి. ప్రైవేటు పాఠశాలలను మూసివేయగా ప్రభుత్వ పాఠశాలలు తెరిచే ఉన్నాయి. కాశ్మీర్ వాణిజ్య పరిశ్రమల మండలి (కేసీసీఐ), కాశ్మీర్ వ్యాపారులు–ఉత్పత్తిదారుల సమాఖ్య (కేటీఎంఎఫ్), మత సంస్థ ముత్తాహిదా మజ్లిస్ ఉలేమా (ఎంఎంయూ), జమ్మూకాశ్మీర్‌కు చెందిన గ్రాండ్ ముఫ్తి నసీరుల్ ఇస్లాం సంయుక్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. 'ఇలాంటి హింసాత్మక చర్యలు ఆమోదయోగ్యం కావు. మన సమాజంలో వీటికి స్థానం లేదు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ సంఘటితం కావాలి. శాంతియుత, సామ రస్యపూర్వకమైన సమాజం కోసం కృషి చేయాలి." అని గ్రాండ్ ముఫ్తి ఒక ప్రకటనలో కోరారు. జమ్మూ ప్రాంతంలో కూడా బంద్‌కు పూర్తి మద్దతు లభించింది. జమ్మూ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్టీ, జమ్మూ బార్ అసోసియేషన్ పూర్తి బంద్‌కు పిలుపునిచ్చాయి. జమ్మూ నగరంలోనూ, ఇతర ప్రధాన ప్రాంతాలలోనూ బంద్ దృశ్యాలు కన్పించాయి. బంద్‌కు రాజకీయ పార్టీలు, నేతలు మద్దతు తెలిపారు. బాధితులకు సంఘీభావం ప్రకటించారు. లోయ అంతటా భద్రతను కట్టుదిట్టం చేశారు. ముఖ్యంగా కీలక పర్యాటక ప్రదేశాల వద్ద అదనపు దళాలను మోహరించారు. నిత్యావసరాలను విక్రయించే దుకాణాలను మాత్రమే అనుమతించారు.

# తిరిగి కేటాయింపులు అవసరం లేదు




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ బ్యూరో : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఇప్పటికే కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల వారీ కేటాయింపులు జరిగాయని, మళ్లీ నీటి కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ అనవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తా పేర్కొన్నారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల వారీ ఎపి, తెలంగాణ మధ్య జలాలను కృష్ణా ట్రిబ్యునల్ కేటాయించింది. అయితే ఎపి, తెలంగాణ మధ్య నీటి పంపకంపై పరిశీలించాలని 2023 అక్టోబర్ 6న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యతిరేకించింది. ఈ నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బుధవారం ఈ పిటిషన్‌పై న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వరసింగ్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున జైదీప్ గుప్తా వాదనలు వినిపించారు. కృష్ణా నదీ జలాలు, వాటి పంపకాలు, ట్రిబ్యునల్ తీర్పులను వివరించారు. ఇప్పటికే కృష్ణా ట్రిబ్యునల్ రెండు రాష్ట్రాల మధ్య ప్రాజెక్టుల వారీ నీటి కేటాయింపులు చేసిందని, మళ్లీ నీటి కేటాయింపులు అవసరం లేదని పేర్కొన్నారు. ఈ సమయంలో న్యాయవాది జైదీప్ గుప్తాతో జస్టిస్ సూర్యకాంత్ ల్యాప్‌టాప్‌ల వాడకం గురించి తేలికైన విషయమని అన్నారు. దీంతో జైదీప్ గుప్తా ఆర్టిఫియల్ ఇంటెజెన్స్ (ఎఐ) టెక్నాలజీ సహాయంతో కృష్ణా నదికి ఉపనదులు వంటి వాటి గురించి సులభంగా ప్రశ్నించవచ్చని అన్నారు. దీనికి స్పందించిన జస్టిస్ సూర్యకాంత్, 'నేను అలా చేయను. అలా చేయడం నాకు చాలా భయంగా ఉంటుంది. మనం దేనిపైనైనా ఆధారపడటం ప్రారంభిస్తే, మనం దానికి అలవాటు పడటం మానవ స్వభావం. అప్పుడు ప్రతి ప్రశ్నకు అలానే ఆధారపడతాం.

# 'పది'లో బాలికలదే పైచేయి.!

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



ఏలూరు : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మరోసారి జిల్లాలో బాలికలే పైచేయి సాధించారు. రాష్ట్రంలో ఏలూరు జిల్లా 21వ స్థానం సాధించింది. 77.24 శాతం ఉత్తీర్ణతతో జిల్లా 21వ స్థానంలో నిలిచింది. 2021-22లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా 57.55 శాతం ఉత్తీర్ణత సాధించగా, 2022-23లో ఏలూరు జిల్లా 64.35 శాతం, 2023-24లో ఏలూరు జిల్లా 80.08 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ సంవత్సరం మూడుశాతం ఉత్తీర్ణత తగ్గిపోయింది. ఏలూరు జిల్లావ్యాప్తంగా మొత్తం 22,365 మంది పరీక్షకు హాజరవ్వగా 77.24 శాతంతో 17,274 మంది ఉత్తీర్ణత సాధించారు. దీనిలో 72.94 శాతంతో 8,146 మంది బాలురు ఉత్తీర్ణత సాధించగా, 81.52 శాతంతో 9,128 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా ఆన్‌లైన్‌లో ఈ నెల 24వ తేదీ నుండి మే ఒకటో తేదీ రాత్రి 11 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని డిఇఒ ఎం.వెంకటలక్ష్మమ్మ తెలిపారు. రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ చేసుకోవాలనుకునే అభ్యర్థులు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు మాత్రమే ఫీజు చెల్లించాలని, రీకౌంటింగ్‌కు సబ్జెక్టుకు రూ.500 చొప్పున, రీ వెరిఫికేషన్‌కు సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించాలని తెలిపారు. సిఎఫ్ఎంఎస్ సిటిజన్ చలానా ద్వారా చేసిన చెల్లింపులు ఆమోదించబడవని, తిరిగి చెల్లించబడవని, సర్దుబాటు చేయబడవని తెలిపారు. అలాగే మే 19వ తేదీ నుంచి మే 28వ తేదీ వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారని, ఏప్రిల్ 24వ తేదీ నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు అపరాధ రుసుం లేకుండా ఫీజులు చెల్లించవచ్చని, రూ.50 అపరాధ రుసుంతో మే ఒకటో తేదీ నుంచి పరీక్ష తేదీ ముందు రోజు వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. ఇక జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో ఏలూరు ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని బి.గగనశ్రీ 597 మార్కులతో మొదటి స్థానంలోనూ, నూజివీడులోని కుమార్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని కె.డింపుల్ 596 మార్కులతో రెండో స్థానంలోనూ, జంగారెడ్డిగూడెంలోని విద్యా వికాస్ పాఠశాల విద్యార్థి కె.రుష్మిత లక్ష్మీసాయి 596 మార్కులతో మూడో స్థానంలోనూ నిలిచారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో టాపర్స్ వివరాలు చూస్తే ఆగిరిపల్లి మండలం ఎం.సూరవరం జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి జి.జనార్దన్‌బాబు 588 మార్కులతో మొదటి స్థానంలోనూ, మండవల్లి మండలం లింగాల జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి బి.ధీరజ్‌సాయి విశాల్ 587 మార్కులతో రెండో స్థానంలోనూ, కలిదిండి జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి నాయుడు హర్షవర్ధిని 586 మార్కులతో మూడో స్థానంలోనూ, కామవరపుకోట జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి సిహెచ్.సూరదీప్తి 586 మార్కులతో నాలుగో స్థానంలోనూ నిలిచారు.

# విలియం షేక్స్పియర్ జయంతి

గుడిపల్లి:**నివాస్ న్యూస్ ప్రతినిధి**




ద్రావిడ విశ్వవిద్యాలయం, ఆంగ్ల శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ ఆంగ్ల నాటక రచయిత విలియం షేక్స్పియర్ 461 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పద్య పోటీలలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో మొదటి విజేతగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, క్రిష్ణగిరి వారు, రెండవ విజేతగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పాకాల మరియు తృతీయ బహుమతి ద్రావిడ విశ్వవిద్యాల పరిశోధక విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం దొరస్వామి మాట్లాడుతూ విలియం షేక్స్పియర్ నాటకాలు ఈనాటికి కొత్తదనంతో సమకాలీన అంశాలతో దగ్గరగా ఉంటూ అలరిస్తున్నాయన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి కిరణ్ కుమార్ మాట్లాడుతూ విలియం షేక్స్పియర్ జన్మదిన వేడుకల్ని విశ్వవిద్యాలయం జరుపుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తపరిచారు. డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య కే. శ్యామల మాట్లాడుతూ ఇలాంటి పోటీలు జ్ఞాన సమపార్చనకు, వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతాయి అన్నారు.

# నిబ్బరంగా ఉండండి..ధైర్యంగా ప్రజల్లోకి వెళ్ళండి...

**టీడీపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గలు వివరించండి...**
**సూపర్ సిక్స్ హామీల మోసలపై ప్రజలతో చర్చించండి..**
**మళ్ళీ వచ్చేది జగనన్నే..ఇది తథ్యం..**
**మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి..**



నివాస్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ల ఈ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు గురించి వైఎస్ఆర్సిపి నాయకులు దృష్టికి తీసుకు వస్తున్నాను. 9 నెలలు అయింది తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలల నుంచి వాళ్ళు చెబుతూనే ఉన్నారు జగన్మోహన్ రెడ్డి మీద ఆయన దగ్గర పనిచేసిన వారి మీద లేదా వైఎస్ఆర్సిపి నాయకులు మీద కంప్లైంట్ లు పెడతామని. నిన్న చూశాం ఎవరైతే అడ్వైజర్ గా పనిచేసిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఐపీఎస్ ఆంజనేయులు ఇలా అనేకమందిని గడచిన మూడున్నర నెలలో అక్రమంగా అరెస్టు చేయటం జరిగింది. ఈ తెలుగుదేశం ప్రభుత్వంలో ఒకళ్ళిద్దరు వైఎస్ఆర్సిపి నాయకులు నాకు ఫోన్ చేసి ఆందోళన చెందారు.ఈ రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా.మీ యొక్క జ్ఞాపక శక్తి ఒక పది పదిహేను సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లండి. 2010 ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి ఏం జరిగిందో అక్రమ కేసులు ఈ పార్టీ నాయకులకు లేదా జగన్మోహన్ రెడ్డి కి ఏమైనా కొత్త నా ఆరోజున జగన్మోహన్ రెడ్డి ని ఒక ఎమోషనల్ గా తండ్రి చనిపోతే తండ్రికి కనుగుణంగా ఫాలోవర్స్ అభిమానులు చనిపోతే వాళ్లని ఓదార్పు చేద్దామని భావిస్తే ఆరోజు ఆపమని కాంగ్రెస్ పార్టీ అడ్డ తగిలింది. తన తండ్రి కోసం చనిపోయిన వారి కుటుంబాలను ఓదార్చేందుకు యాత్ర చేయడం ఇష్టం లేకనే కాంగ్రెస్ అడ్డుకుంటే జగన్ మానసికంగా ఎంతో కృంగిపోయారు. అందుకే ఆ పార్టీ నుంచి బయటికి వచ్చి వైఎస్ఆర్సిపిని స్థాపించారు. ఆ రోజున కాంగ్రెస్ పార్టీతో టిడిపి కుమ్మక్కై అక్రమంగా సిబిఐ కేసులు పెట్టలేదా పతాక శీర్షికలో ఇప్పటికన్నా అప్పుడు పది రెట్లు తెలుగుదేశం అనుబంధ మీడియాలో రాయించారు రెండు మూడు సంవత్సరాలు పుంకాలు పుంకాలుగా రాసిన మాట వాస్తవం కాదా... జగన్మోహన్ రెడ్డి ని అక్రమంగా అరెస్టు చేయలేదా ఇవన్నీ జరిగిన ఆరోజు ఏం జరిగిందో ఆ రోజున బై ఎలక్షన్ వస్తే అన్నింట జగన్మోహన్ రెడ్డి .. ఆ తరువాత 2014 ఎలక్షన్లో దాదాపుగా గెలిచే పరిస్థితికి వచ్చాడు..రెండు వాగ్దానాలు ఆయన ఇవ్వకపోవడం వల్ల అధికారం తృటిలో తప్పింది. ఆరోజు జగన్మోహన్ రెడ్డి రుణమాఫీ ప్రకటించి ఉంటే ఆరోజే సీఎం అయ్యేవాడు. అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసే కంటే ప్రతిపక్షంలో కూర్చోవడం మేలని భావించాడు కాబట్టే అమలు చేయలేని హామీలను ఆయన ఇవ్వలేకపోయాడు. చంద్రబాబు అబద్ధం ఆడి అధికారంలోకి వచ్చి రుణమాఫీ ఏమన్నా చంద్రబాబు చేశాడా చేయలేదు... ఇంతకన్నా ఎక్కువ సంక్షేమం ఇస్తానని చంద్రబాబు 2024లో అధికారంలోకి వచ్చాడు..ఏమైనా చేశాడా ఏమి చేయలేదు.ఏది కూడా ఇవ్వలేదు.. జగన్మోహన్ రెడ్డి అమ్మబడి కింద 15000 ఇస్తానని చెబితే చంద్రబాబు 20000 ఇస్తానని చెప్పాడు అది కూడా ఇంతవరకు ఇవ్వలేదు.. రైతు భరోసా కింద 15వేలు జగన్ ఇస్తే చంద్రబాబు 20వేలు ఇస్తానని చెప్పి కనీసం 3000 కూడా ఇవ్వలేదు.. మళ్లీ అక్రమ కేసులు.. మీరు ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి...సేమ్ గతంలో ఏ విధంగా అయితే జగన్మోహన్ రెడ్డి మీద అక్రమంగా కేసులు పెట్టారో మళ్ళీ కూడా అదే పందాని చంద్రబాబు కొనసాగిస్తున్నాడు. 2010లో ఏ రకంగా అచ్చుగుద్దినట్టు రాశారో టిడిపి అనుబంధ పత్రికల్లో మళ్లీ సేమ్ అదే విధంగా ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి మీద ఆ ప్రధాన పత్రికలు అదే టిడిపికి అనుకూలంగా ఉండే పత్రికలు రోజు పుంకాలు పుంకాలుగా కథనాలు రాస్తున్నాయి.. ఏది జరగకపోయినా... అక్కడ స్కాం జరిగింది... ఇక్కడ స్కాం జరిగిందని అడ్డగోలుగా రాస్తున్నారు. మసిబూసి మారేడు కాయ చేసి ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు.నలుగురిని అరెస్ట్ చేస్తున్నారు అని ఈ పత్రికలే ఇష్టానుసారంగా రాస్తున్నారు..ఎవరు వీళ్లంతా వీళ్ళందరూ అరెస్ట్ చేస్తే ఒక ఓటు వస్తుందా జగన్మోహన్ రెడ్డి మీద అభిమానంతో ఆరోజు వాళ్లు పని చేశారు అంతే.ఎక్కడ అక్రమాలు జరగలా కానీ ఇప్పుడు ఏదో ఒకటి చేయాలి కాబట్టి గేమ్ లో భాగంగా వీళ్ళందరూ తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు.అక్రమంగా ఎవరిపై కేసులు పెట్టినా ఎవరినైనా నిర్బంధించిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వీటన్నిటిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రజలు క్షమించే పరిస్థితి ఇక ఉండదు.ఒక ఉద్యమనేది కచ్చితంగా వస్తుంది.గతంలో కూడా ఉద్యమం అంటే విధ్వంసాలు ఘర్షనలు ఏం జరగలేదు.. ఉద్యమం అనేది ప్రజల మనసుల్లో ఉంది అది ఓటు రూపంలో ప్రజలు చూపెట్టేందుకు సిద్ధపడుతున్నారు. గతంలో అదే జరిగింది రేపు కూడా అదే జరుగుతుంది. కచ్చితంగా చెబుతున్నాం తెలుగుదేశం ప్రభుత్వం పాలన పడకేసి వాళ్ళ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కేవలం జగన్మోహన్ రెడ్డి ని ఆయన చుట్టూ ఉన్న అభిమానుల్ని ఇబ్బంది పెట్టేందుకే ఈ ప్రభుత్వం పని చేస్తుంది.జగన్మోహన్ రెడ్డి ని అణగతొక్కలనుకుంటే దుశ్చర్యను ప్రజలు తేల్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారు.. ఎవరు భయపడేది లేదు కచ్చితంగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు నాయకులకు చెప్తున్నాం దుష్ప్రచారం అక్రమ కేసులు అక్రమ అరెస్టుల గురించి భయపడవద్దు నిబ్బరంగా ఉండండి జగన్మోహన్ రెడ్డి చెప్పినట్టు క్షేత్రస్థాయికి వెళ్లి పని చేయండి తప్పకుండా సత్ఫలితాలు వస్తాయి. మళ్ళీ నాలుగేళ్ల తర్వాత జరిగే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావటం తథ్యం... ఇదే జరుగుతుంది...

# పదవ తరగతి పరీక్ష ఫలితాల లో క్రోసూరు మోడల్ స్కూల్ విద్యార్థుల విజయభేరి..





క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 23. పదవ తరగతి ఫలితాలలో క్రోసూరు మండలం మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ మేరీ సుసాన్ పేర్కొన్నారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల లో శ్యామ్ కుమార్ రెడ్డికి 580/600, భవన్ చంద్ర 579/600, నాగ సంజయ్ 573/600 అత్యధిక మార్కులు సాధించారని ఆమె తెలిపారు.పరీక్షకు 92 మంది విద్యార్థులు హాజరు కాగా,90 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం పట్లఆమె హర్షంవ్యక్తం చేశారు.విజయం సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, విజయ కారుకులైనవి ఉపాధ్యాయులకు ప్రిన్సిపల్ మేరీ సుసాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఏ.శ్యాంకుమార్ రెడ్డి 580/600 : సిహెచ్ .భువనచంద్ర 579/600

# పదవ తరగతి ఫలితాలలో కేజీబీవీ విజయ కేతనం...





క్రోసూరునివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 23. మండల కేంద్రమైన క్రోసూరు లో పదవ తరగతి ఫలితాలలో కేజీబీవీ కళాశాల విద్యార్థినిలు విజయకేతనం ఎగురవేశారు.బుధవారం విడుదల అయిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 97.4 ఉత్తీర్ణత మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ చిలక ఇందిరా ప్రియదర్శిని తెలిపారు.కళాశాల ప్రధమ విద్యార్థినిగా దామవరపు శివపార్వతికి 551/600, ద్వితీయ స్థానం పోసిపోగు రేఖ 545/600,తృతీయ స్థానం చిలకా మేరి 536/600 మార్కులు సాధించారని ఆమె తెలిపారు.500 కంటే ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు 9 మంది ఉన్నారని పేర్కొన్నారు.విద్యార్థుల విజయం పట్ల కళాశాల ప్రిన్సిపాల్,ఆధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

# కవ్వించి రెచ్చగొడుతున్న ఖిలాడీ గాళ్



మాస్ మహారాజా రవితేజ సరసన ఖిలాడీ చిత్రంలో నటించింది మీనాక్షి చౌదరి. తనదైన అందం నటనతో యువతరాన్ని మురిపించిన ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లోను అంతే స్పీడ్ గా ఉంది. నిరంతరం ఈ అందాల భామ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా మరో హాట్ ఫోటోషూట్ మీనాక్షి సోషల్ మీడియాల్లో ప్రత్యక్షమైంది. మీనాక్షి ఈ ఫోటోగ్రాఫ్స్ లో టూ హాట్ గా కనిపిస్తోందంటూ బోయ్స్ కామెంట్లు చేస్తున్నారు. ఆమె అందానికి చలి జ్వరం ఖాయం! అంటూ ఫిదా అయిపోతున్నారు. మీనాక్షి తదుపరి హిట్ లో నటిస్తోంది. అలాగే కొలై అనే సినిమాలోను కథానాయికగా కనిపించనుంది. ఈ రెండు సినిమాల్లోను గ్లామర్ ఆవిష్కరణతో పాటు నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటిస్తోందని సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుస చిత్రాలకు సంతకాలు చేస్తోంది. ఇరుగు పొరుగు భాషల్లోను లక్ చెక్ చేసుకుంటోంది. ఇక స్కిన్ షోకి ఏమాత్రం అభ్యంతరం చెప్పని మీనాక్షి ఫోటోషూట్లలోను అస్సలు తగ్గడం లేదు. పెద్ద తెరపై పెదవి ముద్దులకు అభ్యంతరం చెప్పనని స్టేట్ మెంట్ ఇచ్చిన ఈ భామకు అవకాశాలిచ్చేందుకు మన దర్శకహీరోలకు ఆసక్తి పెరిగింది. డార్లింగ్ ప్రభాస్ సరసన సలార్ లో నటించే అవకాశం ఉందని కథనాలొచ్చినా ఎందుకనో ఆ ఛాన్స్ మిస్సయ్యింది. కానీ భవిష్యత్ లో అగ్ర నాయికగా ఎదిగేందుకు అవసరమైన అన్ని క్వాలిటీస్ ఈ అమ్మడిలో దండీగా ఉన్నాయని ట్రేడ్ విశ్లేషిస్తోంది. మోడల్ కం నటి మీనాక్షి అందాల పోటీ టైటిల్ హోల్డర్. ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలో హర్యానా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె మిస్ గ్రాండ్ ఇండియాగా కిరీటాన్ని పొందింది. చౌదరి మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. 1వ రన్నరప్ గా కిరీటాన్ని పొందింది. 2021లో తెలుగు చిత్రం ఇచ్చుట వాహనములు నిలుపరాదు తో తెరంగేట్రం చేసింది. మొదటి సినిమాతోనే ఆకట్టుకున్న ఈ బ్యూటీకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. అయితే సెలక్టివ్ గా కెరీర్ ని ముందుకు నడిపిస్తోంది.

# చిరు-ఓదెల ప్రాజెక్ట్.. నాని కామెంట్స్ విన్నారా?



దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఇంకా సెట్స్ పైకి వెళ్లని ఆ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అనౌన్స్మెంట్ తోనే చిరు- ఓదెల- నాని ప్రాజెక్ట్ పై ఫ్యాన్స్, ఆడియన్స్ వేరే లెవెల్ లో అంతా హోప్స్ పెట్టుకున్నారనే చెప్పాలి. అయితే ఆ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అంతా వెయిట్ చేస్తున్నారు. సినిమా ఎలా ఉండనుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూవీ అప్డేట్స్ రావడం లేటు.. సోషల్ మీడియాలో అంతా వైరల్ చేస్తున్నారు. తాజాగా నాని.. తన అప్ కమింగ్ మూవీ హిట్-3 ప్రమోషన్స్ లో ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. విజయ్ దేవరకొండ ప్యారడైజ్ మూవీ తర్వాత చిరంజీవి ప్రాజెక్టు పనులు స్టార్ట్ అవుతాయని నాని తెలిపారు. ప్యారడైజ్ మూవీ షూటింగ్ మరికొద్ది రోజుల్లో మొదలవుతుందని చెప్పారు. మెగాస్టార్ సినిమాను 2027లో విడుదల చేస్తామని వెల్లడించారు. సినిమాకు సంబంధించిన అన్ని అప్డేట్స్ మరికొద్ది రోజుల్లో ఇస్తామని నేచురల్ స్టార్ పేర్కొన్నారు. సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యాక.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, టైటిల్ వంటి మరిన్ని అప్డేట్స్ ను తప్పకుండా ఇస్తామని అన్నారు. అదే సమయంలో తాను చిన్నప్పటి నుంచి సత్యం థియేటర్ వద్ద చిరంజీవి సినిమా పోస్టర్స్ పెరిగానని చెప్పారు. ఆయనంటే తనకు మాటల్లో చెప్పలేని అభిమానముందని వెల్లడించారు. అదే సమయంలో ఇప్పుడు మెగాస్టార్ సినిమాకు నిర్మాతకు వ్యవహరిస్తుంటే.. ఒక బయోపిక్ తీస్తున్న ఫీలింగ్ కలుగుతుందని నాని అన్నారు. ఎప్పుడూ ఆ మూవీ కోసమే ఆలోచిస్తున్నానంటూ చెప్పారు. ఫ్యాన్ బాయ్ మూమెంట్ కోసం ఈగర్లీ వెయిటింగ్ అని తెలిపారు. దీంతో నాని కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. అయితే చిరంజీవి-శ్రీకాంత్ మూవీ స్టార్ట్ కావడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. వచ్చే ఏడాది షూటింగ్ మొదలు కావచ్చు. కానీ నాని మాత్రం ఆ ప్రాజెక్ట్ పై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు క్లియర్ గా తెలుస్తోంది. ఎంతైనా ఫ్యాన్ కదా అందుకేనేమో. మరి ఆ సినిమా ఎప్పుడు మొదలవుతుందో.. ఎప్పుడు వస్తుందో.. ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# అనుపమని పట్టించుకోరేంటి..? అదేంటి ఎందుకలా అంటే..



కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు. కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది. తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు

నివాస్ న్యూస్ సినిమా

# దిశ స్టైలిష్ లుక్ ఎలివేషన్ సో హాట్!



దిశా పటానీ టెంప్టింగ్ ఫోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. యువతలో నిత్యం అమ్మడి హాట్ ఫోజులు హాట్ టాపిక్. డిజైనర్ సహా అల్ట్రా మోడ్రన్ బ్యూటీగానూ అమ్మడు అగ్గి రాజేస్తుంది. ఇటీవలే మిర్రర్ సెల్ఫీలో బ్యూటీ ఓ రేంజ్ లో సెగలు పుట్టించింది. తాజాగా అమ్మడి న్యూ లుక్ ఒకటి నెట్టంట కుర్రాళ్లలో గుబులు రేపుతుంది. స్టైలిష్ బ్రాండెడ్ జీన్స్ పై బ్లాక్ కలర్ స్కిన్ టైట్ వేర్ లో అగ్గిరాస్తుంది. చినుగుల జీన్స్ చుట్టూ గోల్డ్ కలర్ చైన్ న్యూవేర్ ని మరింత ఫోకస్డ్ గా ఎలివేట్ చేస్తోంది. అమ్మడి స్కిన్ టోన్ ని టాప్ మరింత ఆకర్షణీయంగా మలిచింది. అమ్మడి క్లీవేజ్ అందాలు.. ఆ నడుం ఒంపు సొంపులు కుర్రాళ్లకి కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు చేతులు పైకెత్తి..ఆ నడుముని కాస్త 45 డిగ్రీలు బెండు చేసిన ఫోజు వావ్ అనిపించలే. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. దిశ అభిమానులు ఆ అందాన్నితనవి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు. ఇక కామెంట్ల వర్షానికైతే కొదవలేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే 'లోఫర్' తర్వాత బాలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకుని దూసుకుపోతుంది.